మ. జనముల్ దన్నొనియాడ సత్కృతవర్చావిగ్రహం బొక్క వా
హనరాజంబున నుంచి భవ్యబహువాద్య ప్రావ్యనాదావముల్
ప్రణుతిస్వానము లొప్ప నయ్యాయిసమీపస్థాయి దేశంబులం
దని తంబుం జరియించె విష్ణుమతసిద్ధాంతంబు వర్ధిల్లఁగన్.

చ. వినుము దృఢంబుగా ధరణి విష్ణుమతంబు ప్రకాశితంబు జే
సిన శఠవైరి ముక్కునతిఁ జెల్వముగం గనుపట్టెఁ దింత్రిణీ
ఘనతరుమూలసీమ నుపకారపరుండయి నాఁటనుండి భ
క్తనతులు విస్తరిల్లఁ గురుకానగరిం బహువైభవంబునన్.

వ. పూర్వప్రకారంబున నిప్పటికిం బద్మాసనంబున వకుళభూషణుండు విరాజమానుండై యుండు.

చ. జగతి శఠారిపాదజలజ స్ఫుటభక్తిఁ దనర్చువారు భూ
గగనములం దసాధ్యము లొకానొక టైనను లేక తత్త్వబం
ధ గరిమ [illegible] లయి తత్పర యాత్రికకోటి ముక్తిఁ జే
ర్పఁగను సమస్త లీవిధి విరంబుగ నీమది నిల్పుచుండుమా.

వ. అని భట్టార్యుండు శఠకోపచరిత్రం బెఱింగించె నమ్మహానుభావు ప్రభావం బది భావనీయంబు.

ఉ. విశదముగాఁ బ్రబంధములు వేదపదార్థము లానతిచ్చి న
ర్వతకుల [illegible] ధర్మము తెల్పుచుండి శ్రీ

కు కరణియు గృహస్థు జనసంతతిం బొందనైన శ్రీపరాం
కుశ భక్త భక్తి దలయూచెను గావున మాకు చెప్పెనుర్.

వ. తదనంతరంబ భట్టార్యుం డిట్లుండె దక్షిణ దేశంబుల మధురకవీంద్రుండు మహో
త్సవం బెసఁగ శఠారియర్చావిగ్రహంబు గొని సంచరించుసమయంబున.

సీ. పాండ్యదేశమునఁ దొల్పడుమధురాపురి ద్రవిడభాషా సముదారసుకవి
హస్తగృహీత పాదాంబుజాయుత మకుటాఢ్యలంకృతశిరులైనయాఁడు
మార్గకవిగ్రామణులు గొల్వ శంఖపీఠంబున వెలిగెడికంబుఁ దనెడి
కవిరాజువారు లోకకడ నవ్యాద్యధ్వాను ల్పని దగ్గతి మార్గకోలఁడి
నఖిలవందిత పాద పద్మాగతి | దేవ కవిసింహ హరిపాదధీరగుణప
రాంకుశశఠారి జయజయ యనెడి జనుల | వాక్యములవైఖరికిఁ జాలవార లలిగి.

ఉ. అడ్డముఁబోయి కంబకవి హాఁగడ మిట్లొవరించి మీర లీ
పొడ్డకవీంద్రు డింతవినుడు ల్దగుసేయకుఁ డంచుఁ బల్కినన్.
గడ్డముఁ బట్టిపామ్మనుట గావని శ్రీశఠవైరిశిష్యుఁ డ
య్యడ్డమువచ్చువారి నపుడావర మొప్పఁగఁ జాచియిట్లనున్

గీ. ఎవరియతిశయంబు లిచ్చటఁ దెలియ న | శక్య మట్లు గాన జగడ మేల
శంఖపీఠ మవని సారతరం బని | రచియు మీరలొప్పి నదియె వినుఁడు.

వ. శ్రీపరాంకుశరచితం బగుపద్యం బొక్కటి యాకుపై వ్రాసియిచ్చెద నయ్యాకుఁ
గొంచపోయి మీకంబకవి గనుబరిచి శంఖపీఠంబున నునుచుండుసామాన్య కవిత్వం బ
ట్టిపతంబు ధరించదనుట లోకప్రసిద్ధంబు గావునవివాదం బచ్చటతీరిపోయెడి న
ని వారల నొడంబరచి యట్లు కణ్ణకిళిరై యనెడి పద్యంబు పత్రికపై వ్రాసి
వారలకిచ్చుటయు.

క. వారలిగొని కంబకవిం | జేర నరిగి యుద్విధంబు చెప్పిన నరఁడుం
పారక్షాఁ దగుటఁ బత్రిక | దూరముగా నుంచి కవులతో నథదిర్చెన్.

వ. ఇట్లు శంఖపీఠంబున కథిమానంబుగా నథదిచ్చి కూష్పర్ణచాన నప్పీఠంబు వార
లనంవటఁ దొలఁగఁద్రోయు గొనుచు నప్పత్రిక స్థలశిరంబున నునుచుకొనినం దాది
యుంచ [illegible] రయ్యవసరంబున.

చ. [illegible] దొలఁక [illegible] గేగి [illegible]
లంబున నల్లపిల్లగురురాజు శఠారిఁ గాంచి భక్తిభా
వంబున [illegible] ప్రణతబ్బాగ [illegible] గాథల ప్రబం
ధంబున [illegible] [illegible] ప్రబంధం [illegible].

గీ. మఱియు శఠనిశిష్యవరులఁ గొందఱు దమ | బుద్ధికొలఁదిఁ బద్యములను శ్రీప
రాంకుశుని నుతించి రప్పటియుత్సవ | మఖిలజనుల కొనఁగు నబ్బురంబు.

వ. ఇవ్విధంబునఁ బరాంకుశశిష్యుం డగుమధురకవి యయ్యైదేశంబులలో పట్టణంబుల గ్రామంబుల నూళ్ళపల్లెలను శ్రీపరాంకుశార్చావిగ్రహసమంచితాందోళికాపుర ప్రాకారంబు గాఁ దగువైభవంబులోఁ దిరిగితిరిగి సహస్రగీతిపఠనాపరుఁడై యందఱు వైష్ణవసిద్ధాంతంబునం బ్రవర్తిల్లమండంజేసి మఱలి కురుకాపురంబు బ్రవేశించి యనేకశిష్యజనంబులకు సహస్రగీతి ప్రముఖంబుల నుపదేశింపుచుఁ బరాంకుశ చరణంబు దక్క నన్యంబు దెలియక కొంతకాలంబునకు వైకుంఠసాలోక్యంబు నొందె నని చెప్పి వెండియు నిట్లనియె.

సీ. పరమాణుకారణవాది, తర్కవ్యాఖ్యానకారికి నెందు మోక్షంబు లేదు
స్ఫోటశబ్ద బ్రహ్మసూచకంబగు శబ్దశాస్త్రంబుఁ జదువ మోక్షంబు లేదు
కర్మకారణ వాదకరపూర్వమీమాంస చదివిన దాన మోక్షంబు లేదు
ప్రకృతికారణవాద పరయోగసాంఖ్య శాస్త్రంబు బఠింప మోక్షంబు లేదు
మరిని దేహాభిమానము వదలి విమల | మతి ననన్యప్రపన్నాభిమానితుఁ డగుచును
శఠరిపుకృతప్రబంధ సత్సంప్రదాయ | మెఱిఁగి కలకాల మొకరీతి జరుపవన్న.

ఉ. వారలఁ బుత్రులం మనుపద్రవ్యము లేమి తదర్థమై నృపా
గార బహిర్వితర్ది కలకాచిగడుం గరణత్రయంబు తృ
ష్ణారతి నొందనిచ్చుట నిజంబు నిరర్థక మీవెఱుంగు దె
వ్వారికి రక్షకుండు ప్రతివాద్యుఁడు శ్రీపతి గాడె యెవ్వటన్.

మ. పరివారంబు కళత్రపుత్రులను దా భావించి పోషించ కు
న్న రహింద్రుం గొదరంచు నాత్మహితకృన్మార్గాంఘ్రికైంకర్య మా
దరభారంబున నేయఁదీఱక సమస్తక్షుద్రకృత్యంబులం
దిరుగం జాతుర మూఢు లావసధాత్రిం నిత్యతాభ్రాంతిచేన్.

శా. ఆచార్యుండె పరాత్పరుం డని రహస్యార్థపారీణుఁడై
నీచుం డజ్ఞుఁడు వైష్ణవుఁ డని జనుల్ నిందింప బాహ్యేంద్రియ
ప్రాచుర్యంబు లణంచి సద్గురుపదాబ్జధ్యాననిష్ఠ న్మనుల్
కాంచంబు ల్పరమంబుఁ జూచుహరిభక్తశ్రేష్ఠుఁ గీర్తించెదన్. ... ...

క. గరుడరథభుజగశయ్యా | విరతశయన సత్సరోముని ప్రముఖవరా
పరిశీల తనుమహోన్నత | చరిత్ర లక్ష్మీకళత్ర పారసనేత్రా.

వసంతతిలకము... ఆచార్యతత్పర సంప్రదాయతనాయతీంద్ర
వాచాస్ఫుటోగ్రకుమతాపహృయతాత్మతత్వా
ఆచార్యభక్తహితదాయక దుష్టశూద్రు
జ్ఞాచార్త్రివారక నిరాకృత క్షుద్రముఖ్యా ... ...

గద్య. ఇది శ్రీ మద్వధూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య
కృపాపాత్రాత్రేయసగోత్రి వంగిపురి సీతారామ
విరచితంబైన యాచార్య రత్నహారంబున
దివ్యసూరిప్రభయందు సర్వంబును
చతుర్థతరంగము.

ఆచార్యరత్నహారము.

పూర్వాచార్యప్రభ.—ప్రథమతరంగము.

క. శ్రీశవిధీశప్రముఖా । ధీశ జగద్రక్షణార్థ దివ్యజనిజను
ర్నాశరహిత పురుషోత్తమ । కేశవనగరీ నివాస కేశవదేవా.

వ. అవధరింపు మట్లు శ్రీపరాంకుశయోగీంద్రుం గొనియాడి మాధవదాసునకు శ్రీప
రాశరభట్టార్యుం డిట్లనియె.

సీ. కొంతకాలమునకుఁ గుతలంబున సహస్రగీతి ప్రబంధంబు భీతిపఠన
పాఠనంబులు లేక పరువడి నుత్సన్నమైన నాథమునీంద్రుఁ డవతరించి
శ్రీపరాంకుశు భక్తి సేవించి తచ్ఛిష్యుఁడై తత్ప్రబంధ మత్యంతకరుణ
వడసి నానాదేశవాసిజనంబుల కతికృప నదియెల్ల నరసి చెప్పి
వైష్ణవమతంబు చాల నిర్వాహకంబు । చేసె నదియాదిగా నవిచ్ఛిన్న మగుచు
వైష్ణవమతంబు వర్ధిల్లె వసుధ నింక । దనరు నదివిను మాచంద్రతారకముగ.

ఉ. భూరిగతిం బురాణములఁ బూర్వగురూత్తమసూక్తులం స్ఫుటో
దీరితమైన లక్ష్మణమునీంద్ర దశాదిమ దివ్యసూరిగో
దారమణీ శఠారి చరితం బతి సంగ్రహ మొప్పనీకు నే
నేరిచినట్లు చెప్పితి ననింద్యుల కీవెఱిగింపు మిక్కథల్.

గీ. అనిన యాచార్యునకు నిట్టులనియె శిష్యుఁ । డాదరంబున రామానుజాదిదివ్య
సూరిచరితము ప్రస్ఫుటసూక్తిఁ దెలిపి । తింక నేదీనిఁ దగువారి కొసఁగ నేతు.

వ. అని ప్రశ్నపరుండై వెండియు నిట్లనియె.

మ. సకల క్షోణిసహస్రగీతిఁ గతముత్సన్నంబుగా శ్రీశఠా
రికి శిష్యుండయి నాథయోగి యదిధాత్రిం వర్ధిలంజేత యె
ట్లు కలిం ముందు శఠారి పుట్టె నటయేండ్ల్ మూడు వేవేగఁబు
ష్టిక గాంచెం భువి నాథుఁ డెట్లమరి యుండుం వీరికేకస్థితుల్.

క. విన వేడుకగల దతికృప । మును కొని వివరింపు మఖిలపూర్వాచార్యా
శ్రీనవచరిత్రము శిష్యుం । డను వినుమ తెలియఁజెప్పుటయు తగవనఘా.

సాధనముల ప్రభావము.

సీ. అనిన భట్టాఖ్యుఁ డిట్లనియె నీసందియ మెల్ల బాయఁగ నిక్క మెఱుఁగఁ జేతు
వింధ్యాద్రి తుండీరవిషయంబునకుఁ జోళదేశంబునకు మధ్యదేశమగుట
మధ్యదేశమను నామంబునఁ దగుదేశమున భూరిసంపద బొలుచు వీర
నారాయణపురంబునను ద్విజుఁడైన యీశ్వరభట్టునకుం గలి నరయ మూడు
వేలయిన్నూట యిరువదినాలుగేళ్ళు । జనిన శోభకృద్వర్షరాజమున జ్యేష్ఠ
పూర్ణిమామిత్ర నక్షత్రమున కుమారు । డనయమయ్యె నెఱింగి యయ్యులచెలంగ.

వ. విష్వక్సేనునకుఁ బారిషద్యుం డగు ద్విరదవక్త్రునంశంబున నిట్లుదయించి యథోచి
తంబుగా దండ్రివలన జాతకర్మాదిసంస్కారంబులం గావించి సర్వశాస్త్రవిశారదుం
డును దివ్యతేజోవంతుండును జ్ఞానసంపన్నుండును విష్ణుభక్తిపరాయణుండును స్వకీ
య పాండిత్యనిర్జితాఖిల విద్వన్మండలుండును నగునాథముని దనపత్నియుం దీశ్వర
ముని యనుపుత్రుం బడసి యనేకకాలంబు వీరనారాయణపురంబున శ్రీరాజగో
పాలదేవునకుఁ గైంకర్యంబు సేయుచు నొక్కనాఁడు.

క. సకుటుంబముగాఁ జని దా । సకలక్షోణీస్థదివ్యసంతతిఁ గని య
త్నుఁడుఁ దగుచు రాజగోపా । లకుఁ బానతిఁ గాంచి యమరదింబునఁ జనియెన్.

చ. స్థిరమతి భూమిలో సకలదేశములం దగు దివ్యదేశముల్
దిరుగ కుటుంబయుక్తుఁడయి నారక జూచి భజించి వెండియుం
బురికిఁ జనం దలంచె నెట్టులు నమోయని ప్రొక్కఁగఁ గొన్నియేండ్ల క
ప్వరగుణశాలి యత్న మహాత్మ్యసాధికమంబు లైనవా.

వ. ఇట్లు వచ్చి శ్రీరాజగోపాలదేవునకుఁ బ్రణమిల్లి తత్సన్నిధానంబునఁ గుటుంబంబున
కు జీవనంబు జరుపుచుఁ దనగృహంబున సుఖంబుండునంత నొక్కసమయంబున.

సీ. పడమటి నుండి వైష్ణవుల్ గొందఱు పనివచ్చి రాజగోపాలసన్ని
ధిని శ్రీసహస్రగీతిం బదిగాథల విన్పించిరి విస్మయపడి
యవశిష్టగాథల నడిగి వారెంచు తెలియని చెప్ప నాథాఖ్యుఁ డవియుఁ బ్రాప్తి
తత్కృతిపాద్యుఁడై దగుశార్ఙ్గపాణిదేవుని సమీపమునకుఁ జని మనమున
జేరి యష్టాంగయోగము చేతఁ బ్రీతుఁ । జేయ నాతఁడు గాన్పించి దాయఁ జనిన
హ్రస్వతి శఠారి వచ్చుఁగనియెదు । రేగఁ గురుకాపురంబున కేగుమనిన.

వ. నాథయోగీంద్రుండును మహాప్రసాదం బని యాజ్ఞఁ గొని కురుకాపురంబునకుం జని
రమానఖుం డయిన యాదినారాయణదేవునకుఁ బ్రణమిల్లి తింత్రిణీమూలంబునను
ల్లసిల్లు శ్రీపరాంకుశయోగీంద్రుం గాంచి.

గీ. వంశజంబు నేసి వరభక్తి నచట వ | సించి మధురకవికి శిష్యుఁ డగుచు
నుండెఁ దనరు శ్రీపరాంకుశదాసాఖ్యు | నొకనిఁ జూచి యోగి పలికె నిట్లు.

క. భాగవతోత్తమ శఠజి | ద్యోగీశ్వరసూక్తి జదివియున్న మహాత్మం
బేగతి గనవచ్చితిఁ గృప | నేఁ గాదన కతని నెఱుఁగఁ జెప్పుమి సాధూ.

గీ. లేకయున్న దయ దలిర్పఁగఁ బత్సూక్తి | కలితశోకమైన గరుణ నొసఁగు
మనిన నాథయోగి కనియెఁ బరాంకుశ | దాసుఁ డాదరప్రధానమూర్తి.

సీ. శఠవైరి సూక్తులు చదివినవార లిప్పుడిలేరు తత్ప్రకములును లేవు
దీనికిఁ గారణ మేనెఱిఁగించెద నిగమార్థమంత యొప్పఁగ సహస్ర
గీతి శఠారియోగి రచించె నది పఠించినవార లపుడ ముక్తిని భజింప
వగచుచు నది చదువఁగఁ జదివించఁగ నందఱు భీతిల నపుడు గొంద
ఱెట్టి పుస్తకమయ్యెయో యింటనున్న | నెఱుఁగ కెవ్వరైన జదువు నిట్లు చన్న
రనుచు సూత్రము దీసియయ్యాకులెల్లఁ | బాఱవైచిరి పడిఁ దామ్రపర్ణినీట.

ఉ. అప్పుడొకయాకుమాత్రము రయంబున నొడ్డుకు మళ్ళి చేర భీ
తిపడిరి కొందఱిచ్చ నది దెచ్చి పఠించిరి కొంద ఱేమనీ
కిపు డుపదేశమిత్తు నవియొంది కడుం బదిరెండు వేల మా
ర్గ పగతినంతయుండవలె యాదర మొప్ప జపింపు మిచ్చటన్.

వ. ఇట్లు పరాంకుశయోగీంద్రుని కభిముఖంబుగా జపించిన నమ్మహానుభావుండు సా
క్షాత్కారంబు నొంది సమస్త ప్రబంధంబులును సమగ్రంబుగా నీకుపదేశించు నని
యానతిచ్చి తదనుకరంబున శార్ఙ్గపాణి విషయంబు లగుతద్దశ గాథల నత్యైష్ణవుం
డు నాథమునికి నుపదేశం బాచరించిన.

ఉ. ధీయుతుఁడు నాథయోగి తదుదీరితరీతి శఠారి ముందఱం
గూరిమి మెప్ప దివ్యదశగాథలు భక్తి జపించు నంత నిం
పారఁగ నాథయోగికి శఠారి కృపామతి దివ్యదృష్టి నెం
పారఁ నొసంగి ప్రేమ దెలియం వివరించె విశిష్ట సూక్తులన్.

గీ. అటు సహస్రగీతి యాదియౌ దివ్యప్ర | బంధములు రహస్యవాక్యములును
వేదవేద్యమైన విష్ణుసిద్ధాంతము | ష్టాంగయోగ మెఱుఁగ నానతిచ్చె.

వ. మఱియు భవిష్యదాచార్యవిగ్రహం బొకటియు నత్యాదరంబున నొసంగెనుసహ
స్రగీతి పఠించిన యుత్తరక్షణంబున మోక్షంబు బొందుటఁ దద్గ్రంథంబున ని
ర్ణయింపంబడె నట్టిన నజ్ఞులు పఠింపమి నుచ్ఛన్నంబయ్యె నని యప్పుడది దొలఁ
గించి యూహించి వకుళాభరణుం డదిపఠించిన వారికి దేహావసానంబున మోక్షంబు

గలుగుట వేఱొండు స్తోత్రమే నందు రచియించి తత్త్వసారంబున నుపదేశించినఁ గృతార్థుండై నాథయోగి యచ్చటఁ గొంతకాలంబు తత్త్వత నతత్త్వజ్ఞుండైయుండెన ని చెప్పిన భట్టార్యునకు మాధవధాముం డిట్లనియె.

సీ. ఆర్య భవిష్యదాచార్య విగ్రహము పరాంకుశయోగి నాథార్యునకు నొ
సంగెనంటిరి భవిష్యద్గురు విగ్రహమ్మేగతి నొసఁగె నాకెఱుఁగఁ జెప్ప
మనుడు భట్టార్యుఁడిట్లను రహస్యం బిది చెప్పఁగఁ దగదైనఁ జెప్పెద విను
నాథయోగి సహస్రగాథలు పఠియించి శఠవైరి యాచార్యకోటిగి యిందు
జూడఁగ భవిష్యదవతార సూచక మొక | గాథ దగె దాని యర్థము కమ్మని చెప్పు
మనిన శఠరిపుఁ డొకశిల్పకునకుఁ గలను | గానుపించుచు నొక్కవిగ్రహము చూపి.

క. బహుకౌశలమున నావి | గ్రహము పగిది యొకటి రచనగావించి దయా
విహితమతి నాథయోగికి | రహస్యముగ నిమ్మ శిల్పరచనా చతురా.

గీ. అని యదృశ్యుఁడైన నాతఁడు మేల్కాంచి | విస్మయంబు జెంది వేగ కలను
గన్న విగ్రహంబు కైవడి నొకవిగ్ర | హంబు రచన చేసి యతిరయమున.

వ. నాథమునికిఁ గానుపించి శఠారిపనుపునం గావించితినని యర్పించి చనియెనదియమ్మ హానుభావువలన బుండరీకాక్షుండు వడసె నప్పుణ్యాత్ముల రామమిశ్రుండునై నియె నాళివ్యవర్తనుఁడు యామునునకొసంగె నమ్మోగివరు వలనం బడసి గోష్ఠీపూర్ణుండు శ్రీనామధేయంబునం దగురితనూజునకు నొసంగె నగ్గోష్ఠీపూర్ణుస న్నిధిని శ్రీమద్రామానుజుండు మంత్రగ్రహణంబు చేసినయుత్తరక్షణంబున నవ్వి గ్రహం బదృశ్యంబయ్యె నని మఱియు నిట్లనియె.

క. హారితమునీంద్రునితో శ్రీ | హరి యొకతఱిఁ బలికెఁ గలియుగాది మహాఘం
ధరశేషఫణీంద్రుం డవ | తరించు నీగోత్రమునఁ బ్రభావం బగుచున్.

గీ. తానుగుపడిన యర్థము ప్రస్ఫుటంబుగా | దెలియఁ బ్రహ్మసూత్రములకు భాష్య
రచనచేసి శిష్యరాజి యగ్గింప వై | ష్ణవమతంబు పెంపెసంగఁ జేయు.

క. అని తెలియఁ జెప్పె మఱియును | విను మొక్క రహస్య మింక వివరింతు యతీం
ద్రుని పాదాశ్రయుఁడనుట | కనుమానము వలదు నిక్క మని నమ్మ మెసర్.

వ. కావున శఠారిప్రముఖులందఱు తత్సంబంధంబు గలిగియుండిరి. నీకిదియంతయు మున్నె వివరించి వివరింపంబడియె ననిన నస్మద్యతి సంతోషించి యనంతరవృత్తాంతం బెఱింగింపుమనుటయు భట్టార్యుండిట్లనియె నట్లు శఠారిప్రభృతి సమధిగతాఖిలరహస్యుండై నాథయోగీంద్రుండు.

సీ. కొంతకాలమునకు గురుఁడగు శఠవైరిచే ననుజ్ఞాతుఁడై శీఘ్రగమన
మున వచ్చి శార్ఙ్గపాణిని గాంచి సేవించి యపుడు పర్యాప్తామృతాఖ్యనిత్య
సూర్యాఖ్యయును భక్తి జొప్పడ నద్దేవుఁ బ్రార్థించి వీరనారాయణపురి
కేగి ముందుగ బ్రియ మెసఁగ శ్రీరాజగోపాలదేవుని సమీపంబు జేరి
మ్రొక్కి తదనుజ్ఞ తనగృహమున ననేక | శిష్యసంఘంబులకు శఠజిద్విశిష్ట
సూక్త్యుపదేశ మొనరింపుచుండె విమల | యశము హరిదంతరమ్ముల నావరింప.

చ. ఇటు శఠవైరిసూక్తి వెలయింపుచు నాథమునీంద్రుఁ డందరా
దటఁ బను జేర శిష్యులయి ధన్యపదస్థితి నొందుచుండ నం
తటఁ బరభాగినేయుల ముదంబున నిద్దర దేవగాన ము
త్కటగతిఁ బాడువారిఁ గని గాథలనన్నిటిఁ జెప్పె వారికిన్.

వ. ఇట్లు వారిచేతఁ దత్ప్రబంధంబులన్నియుఁ బాఠంబు సేయించి మున్ను వేదవ్యా
సుండును వేదంబునకుం బోలె నగ్గాథలకు దాత్తానుదాత్త స్వరకల్పనంబు గా
వించి తత్ప్రకారంబున రాజగోపాలదేవుసన్నిధిని దదుత్సవంబులందు నిరువురు మేన
ల్లురచే దేవగానసమంచితంబుగా నవి పాడింపుచుండె నంత.

సీ. ఆమ్మహాత్మునకు మేనల్లుం డెన్న ముందర నిల్పఁ దగువాఁడు పరమదేవ
గానుండై దగఁ గురుకానాథ పుండరీకాక్షాఖ్యు లిరువురు వరయఁ గృష్ణ
లక్ష్మీముఖులు నిరంతర దాస్యులు లొమ్మండుగురు గూడ దుర్జయు లుర
వానిపరీక్ష లను శేకావళ ముఖ్యశిష్యులకు విశేషార్థములఁ గృపనుప
దేశ మొనరించి యష్టాంగదివ్యయోగ | ధారణము మాని తాన్యాయతత్త్వశాస్త్ర
ము దగ యోగరహస్యము పురుషనిర్ణ | యంబనెడి గ్రంథములమూటి నటరచించె.

వ. ఇవ్విధంబున రచియించి శిష్యులకు వానిం దెల్లంబుగా నెఱిఁగించి.

క. కురుకానాథునకును యో | గ రహస్యము లెల్లఁ దెలిపి కమలాక్షుని న
త్వర నీకునది యెఱింగిం | తు రమ్మని నతండు గడు నతుండయి పల్కెన్.

గీ. అంగము దొఱంగునప్పు డష్టాంగయోగ | సదుపదేశము గాంతు నట్లు దయసేయు
మనినఁ గడు రెన్న యనుచు సహస్రగీతిఁ | దగువిశేషార్థమంత యాతనికిఁ జెప్పె.

క. తనయుండగు నీశ్వరమునిఁ | గని నీకుఁ గుమారుఁ డొకఁడు గలిగెడివాని మా
తని కీవు యామునాఖ్యం | దను పేరిడు మనుచుఁ దెలియ నానతి యిచ్చెన్.

వ. ఇట్లానతిచ్చి కురుకానాథ పుండరీకాక్షు లనియెడి శిష్యుల నిద్దరిం జేరి యాశ్వర
మునికి జనియించునట్టి పుత్రుం డుదయించెడి మీకు నే నుపదేశించిన యష్టాంగయోగ రహ
స్యంబులును దివ్యదర్శన నిర్వాహకంబు లయిన సమస్త రహస్యార్థంబులును మ

త్పరుండగు నతనికి సవినయాదరంబున నాలింగించి మధ్యాహ్నంబువలన నవ్వాఖ్యా
దర్శన స్థాపకత్వంబునందు సమర్థుం జేయుం డని నియోగించి.

సీ. తా యోగధారణ తత్పరుండై కొంతవడి కదలని యున్నాడను దనదు
సుత యిద్దరిప్పు డిచ్చో ఖడ్గ తూణీర ధనురాది సకలసాధన సమేతు
లుదితపూర్ణేందు సముజ్జ్వల ముఖులు రాజకుమారు లొక్క బాలికయుఁ దాము
వచ్చి నాథమునీంద్రుఁ డెచ్చట నున్నాఁ డటంచు నన్నడిగి యనంతరంబ
యువ్వీథిత్రోవ నెచటికో పోయిరనుచు । జెప్ప శ్రీరామలక్ష్మణ సీతలనుచు
వారిఁగను వేడ్క నాత్రోవ వడివడిఁ జనె । నాథయోగిప్రభావ మెన్నంగఁదరమె.

చ. చనిచని త్రోవ వచ్చు జనసంతతులం గని మువ్వురిందు న
య్యనఁ జనిరిప్డు చూచితిరె యంచుఁ గదుం బెలి వారు చూడలే
దనవిని యుస్సురంచును దదర్పిత చేతనుఁడై మునీంద్రుఁ డిం
పున నొకచో నొడల్ విడిచి పోయెఁ జెలంగి త్రిపాద్విభూతికిన్.

వ. ఇవ్విధంబున మున్నూట ముప్పది సత్సరంబులు జీవించి శాతసవత్సర మాఘమాస బ
హుళ పక్షంబున నేకాదశి నివ్విధంబున నాథయోగీంద్రుండు పరమ పదంబునకుఁ
జేరుటయు.

చ. వడివడి నాథయోగి చను వర్త్మము తప్పక యేగియేగి యొ
క్కెడ జల జేక్షణ ప్రముఖు లెల్లను దచ్చరమాంగ మార్గ్యతో
నడలుచుఁ జూచి రక్షగతి నయ్యెడ నీశ్వరముని పొక్క చ
య్యెడ లోగి బ్రహ్మమేధ విధి యొప్ప దహించె సశిష్యుఁడై దగన్.

వ. ఇట్లు నాథయోగీంద్రు చరమ విగ్రహంబునకు బ్రహ్మమేధ సంస్కారంబు సేసి । శ్రీ
రనారాయణ పురంబు బ్రవేశించి నాథమునికిఁ బ్రధానశిష్యులగు పుండరీకాక్ష ప్ర
భృతులచే నాదరింపంబడి యీశ్వరమునిగృహంబున నుండెనని వెండియునిట్లనియె.

గీ. జ్యేష్ఠమాస శ్రవణతార నెలమిఁ గృష్ణ । మంగళ క్షేత్రమున ద్విజమణికిఁ దనుజ
వించి నాథార్యకటనాశ్రయించినట్టి । ఘనుఁడు శ్రీకృష్ణలక్ష్మణుఁ డనెడి యతఁడు.

సీ. దివ్యసూరులు మున్ను దేహులకుఁ బ్రపత్తి ధర్మమె ముఖ్యకృత్యమని ద్రవిడ
సూక్తుల నానతిచ్చుట నప్పనికిఁ బూని శ్రీకృష్ణమంగళ క్షేత్ర నిలయుఁ
డగు విష్ణునకు నిత్యమొగిఁ బుష్పకైంకర్య మొనరింపుచుండంగ నొక్కనాడు.
నృప భటు లిద్దఱు నెరి రెండు కుసుమ్మారంబులు వెంటరాఁగఁ గోవెలయెదుటికిఁ
ద్రోవవచ్చి శ్రీధరుం జూడఁ గోరి యు । న్నటను జెప్ప లూష్పి చనుమ లోని
కర్ధవిధమునం గృతాచ్యుత దర్శను । లగచు మరలివచ్చునంతలోన.

క. తనుఁదన పెంచిన భటు లా | డ్చిన చెప్పుల కాచుకొని విశిష్టప్రీతిం
శునకము లుండఁగ నందొక | శునక మితరచెప్పు లోలిఁ జూచెం గడిమిన్.

గీ. అప్పు డయ్యుపానహముల సంరక్షకా | యుత్తమయిన శునక మతిరయమున
నినద మెసఁగఁ గదియ నిరుపమగతి రెంటి | కయ్యె యుద్ధ మద్భుతావహముగ.

వ. అయ్యవసరంబున రాజభటు లిరువురు గన కుక్కురద్వయంబు సమరంబు సేయుచుండ నందొకటి యొకదానిచే నిహతం బగుటయు నదిసహింపం జాలక మృతశునక స్వామి యగుభటుండు.

చ. తనశునకంబు నిప్పు డిది దర్పమునం వధియించె నంచు దా
ని నముల ఖడ్గధారఁ గరుణింపక త్రుంపఁ దదీశుఁ డగ్ని క
త్తినిగుడఁ జేయు నిద్ద రతిధీరత నుద్ధత రోషు లౌచు నా
రని పగఁ బోరి చచ్చిరి పరస్పర ఖడ్గనికృత్త దేహులై.

వ. తత్ప్రకారం బంతయుం జూచి శ్రీకృష్ణలక్ష్మ్యాచార్యుండు.

ఉ. కోరి యుపాన దర్థముగ కుక్కురముల్ మృతిఁజెందె వానికై
వీరిటు ద్రుంగి రాశ్రితుల వేదన ప్రాకృతులైన నోర్వ రి
త్తీరున యుంట శ్రీహరి కతిప్రియహేతువు గాన నేను ని
త్తీరున నుందునంచు నతిధీరత నిశ్చయ మొప్ప నాతఁడున్.

క. అలచేతుల జానువులం | ధరఁ దిరుగుచు విష్ణుదేవ దత్తాన్నము నీ
రసుఁదుగ గోముఖముగ ప | త్వరఁ గొని జీవించెఁ గొన్నివాసరము లటన్.

గీ. అంతఁ ద్రిశనగరి వంపతి కలలలో | నొక్కనాటిరాత్రి యొప్పలూలుక
రంపు చూడఁ గృష్ణలక్ష్మ్యనునకు రేపు | ముక్తినిత్తుననుచుఁ బ్రాని పలికె.

వ. అట్లానతిచ్చిన నప్పురంబునం గలవారందఱు విస్మయంబంది యెఱుకాడు నేమరై యద్దేవు సన్నిధికిం జని యుండుటయు శ్రీకృష్ణలక్ష్మ్యాచార్యుండును.

ఉ. జాను చరత్వ మొప్ప హరిదక్కటికిం జనుదెంచి యుంపఁటుం
లై నొగి పేచిమాడ హరిపాద యుగంబునఁజేరి భక్తి కెం
పూన నదృశ్యుఁ డయ్యె సకలోత్తము శ్రీపురుషోత్తముం ఘనం
బైన ప్రపత్తిఁ జెంతిలు మహాత్ముల కెందు నసాధ్య ముండదే.

గీ. భక్తిచే సాధయోగీంద్రు భాగినేయు | లిరువురుందురు రంగపురీశునొద్ద
దేవగాన మొనర్చుచు దివ్యమహిమ | జగతిలో నెల్ల సర్వాతిశయత మీఱ.

వ. శ్రీరంగపురంబునకు వాయుదిక్కున మూఁడుక్రోశుల మేరం దనరు శ్వేతగిరి యం దు విష్ణుచిత్త విమలుం డగుపద్మాక్షు పనుపున దివ్యక్షేత్రంబున [illegible]

త్పర చైత్రమాస పూర్ణిమా పుష్యనక్షత్రంబున బుండరీకాక్షుండు జన్మించి నాథ మునీంద్రు నాశ్రయించి యతనియొద్ద బాండ్యదేశంబున గురుకాపురంబునందు బుష్యమాసంబునందున విశాఖా నక్షత్రంబున గురుకానాథుఁ డుదయించి పుండరీకాక్షు కృపచే నాథముని నాశ్రయించి పంచసంస్కారంబులు వడసి యిట్లిద్దరు నాథముని యొద్దఁ బ్రధాన శిష్యులై యుండి యాచార్యుం డట్లు పరమపదంబున కరిగిన. యనంతరంబ.

క. పుడమి నెటు పుండరీకా | క్షుఁడు వైష్ణవదర్శనంబు శోభిలఁ జేసెం
గను గురుకానాథుఁడు దగు | నెస యోగారూఢుఁడై తదేకత మెలఁగెన్.

వ. వారిలోఁ గురుకానాథుండు దేహపతన పర్యంతంబష్టాంగయోగ పరుండైయాచార్య పదంబు ననుచింతించుచు నూట డెబ్బదియేను సంవత్సరంబులు జీవించెననియు నిట్లనిరి.

సీ. చోళదేశమునఁ బ్రస్ఫురిత మాకావేరిదరి రంగనగరి యొద్ద బహువిబుధ
కలితమై తగు మణల్కాళనియెడి ప్రవిదపుఁ బేరు దనరఁ బాడఁగ మనోహా
రము విప్రపుణ్యాసుర మగు సౌగంధి కుల్యపురంబునం దొక్క యగ్రజన్మ
నకుఁ గుమురాశమునం బిరోధ్యబ్ద మాఘాది పక్ష మఖర్క్ష సౌమ్య
వారయుక్త చతుర్దశీ వాసరమున | రామమిశ్రుఁడు జనియించి ప్రేమఁ బుండ
రీక నేత్రుని గురుగా వరించి శిష్య | పంక్తి మునందు ముఖ్యుఁడై పరగె విల్ల.

శా. ధీయుండై గురువింట నాతఁ డెపుడుం దేహాభిమానంబు వీ
డోరం బోవిడి సమస్త దాస్యములు సేయుం జొచ్చి తా నొక్కెడ
స్నానార్థం జని వెండి పంకమున రానేర్చని లోలాక్షులౌ
హానిం దక్కుచు బాలపుత్రికలఁ జేవం బ్రోచి తెచ్చెం దరిన్.

వ. ఇట్లితఁడు రాచబిడ్డల నింటికిఁ బ్రోచి తెచ్చుట చూచి పుండరీకాక్షుండు తద్వృత్తాంతంబు తన పుత్రికలవలన నెఱింగి యితండు దేహాభిమానంబు సవాసనగా వదలి యాచార్య కైంకర్య నిష్ఠాగరిష్ఠుండై యున్నవాఁ డని యమ్మహానుభావునకు నశేష విశేషార్థంబులు కృపచేసి వైష్ణవదర్శనంబునకు నీవు నిర్వాహకుండవై యుండుమని [illegible]యు నిట్లనిరి.

క. విను విశ్వేశ్వర మూర్తికి నొక | తనయుం డుదయించు నీవు తదయుక్ దయచేఁ
దని వైష్ణవ దర్శనమున | కనుకూలునిఁ జేయవలయు నఖిలార్థములన్.

క. యామునముని యను పేర | ధీమంతుని కొసఁగి సదుపదేశంబున ని
స్సీమత వైష్ణవదర్శన | మీ మహి వర్ధిల్లఁ జేయు మీవు నిపుణతన్.

వ. అమ్మహాచార్యుఁ డగు నాథయోగీంద్రుం డిట్లానతిచ్చు నాచార్య వాక్యంబు నెఱవే

ర్పుటకు వారుఁ గాలంబు చాల దది నియుక్తులైరయ్యె నని చెప్పి యంత.

క. గురుఁ డగు నాథ మునీశ్వరు । చరణాంబుజ చింతనంబు సలుపుచును నొవల్
దొలఁగి మహాత్ముండగు పుం । డరీక నేత్రుండు పరమధామము జెందెన్.

గీ. గురు వియోగదుఃఖ మరసి సహించి శ్రీ । రామమిశ్రముఖులు ప్రేమ గురుని
మేని కపుడు బ్రహ్మమేధ సంస్కారాదు । లాచరించి రంద లౌనసంగ.

క. విను మంతఁ దనదు శిష్యుల । కనఘుఁడు శ్రీరామమిశ్రుఁ డఖిలార్థము లిం
పునఁ జెప్పుచు వైష్ణవ ద । ర్శన వృద్ధిం జేయుచుండె సద్గురునాజ్ఞన్.

గీ. వంగిపురి లక్ష్మణార్యాఖ్య వైష్ణవుండు । ముందు శ్రీరామ మిశ్రుల ముఖ్యభక్తి
నాశ్రయించెను పెఱశిష్యు లమితమందు । శిష్యపంచక మర్థిఁ బ్రసిద్ధమయ్యె.

చ. పరమత జేత సర్వహిత వైష్ణవదర్శన నేత యామునీ
శ్వరముని శాత్మజాండు వడి సంభవమొందఁగఁ గోరుచుం యతీ
శ్వరకృత భాష్య సూక్తులను సద్గుణసూక్తులు శిష్యకోటి కా
దరమున రామమిశ్రుఁడు యథావిధిఁ జెప్పుచునుండె నిత్యమున్.

ఉ. పాయక రామమిశ్రుఁ డిట్లు వాసిలె రంగపురంబునందు భా
ర్యాయుతుఁడై మహాత్ములు ప్రబోధింపఁడ నీశ్వరమాని వీరనా
రాయణ పట్టణంబునఁ గురంగమరిం విను నాథయోగి చం
ద్రాయత సూక్తి సత్కరల వాగ్విధ్వస్తచకోరతుల్యతన్.

వ. ఇట్లు కొంతకాలంబు చనుటయు.

క. ఈశ్వరమానీశ్వరు వ్రాక । యేశ్వరి గర్భంబుఁ దాల్చె శ్రీశ్వరుకృపచే
శశ్వద్దుదుగర జోదోషము । సశ్వర మొందెనని యెనగ నమదబంధోత్కర్ష.

మ. ప్రతిశాఖాశిఖరాభిశోక్తి విబుధస్తుత్యార్థ సచ్ఛంద్రికా
వితతాచ్ఛాదన విస్ఫురత్కలి సముక్ష్వేలాభ్ర జంఝామరు
ద్గతి నాకాశ సమత్వ భాగుపర రంగస్మూర్తి వర్ధిల్లె న
ద్భుతమై యత్ర్భమునం మరుజ్జనన మొందుం సుప్రసిద్ధంబుగన్.

గీ. అణుతి నను మొంద నణువయియధికమయిన । నధికమై యెప్పుడ త్త్వమంత రాత్మ
యానవఁగ వంపఱార ణీయాణ్యనహ శ్రుతి । యర్థమటఁ బ్రస్ఫుటంబుగ నండరరయ.

చ. సునిశితబుద్ధి శేర్ష్వపుప సూక్ష్మత స్థూలత దాల్చి కార్య కా
రణ సమయాంబులం దనరు బ్రహ్మము బోలు ఆలోంగి మధ్య మ
ట్లన నవికారి యూనసుమ శాంతర దూషణ మొప్పనే విశే
షణమున శబ్దకారి మన శాస్త్ర పరిష్కృత యుక్తి యుండఁగన్.

గీ. పడఁతిమోము తెల్లబడి పూర్ణిమేందు వి | భ్రమము నేయ విధుదకారనయన
వికసనంబు లొప్ప విమల మానసవిరో | జములు చాల మొణుగ సాగెనప్పుడు.

గీ. సృష్టి భూతత్య మెచ్చ-'డ శేష దేవ | ముల కటంమిను శ్రుతులనొప్పునటుగావఁ
గడుపులో దివ్యతేజము కాయమొలయ | నాడకాడకు మున్ను మింగనడరె మగువ.

వ. ఇవ్విధంబున మఱియు ననేకప్రకారంబుల నవస్థా విశేషంబు లొప్ప నక్కపురి యుచిత క్రమంబున.

శా. క్షీరంబుల్ గొనుమంచు ప్రేమ మగుపల్ చేవాత పాలుంప సొం
పార న్నిల్వము త్రాలఁగూడదని వ్యర్థాగ్రాత్ము లక్షింప నె
వ్వారల్ నీవలె ధీరఁ జెందరని చెంం ప్రొషగర్జింప న
వ్వారీరత్నము నూతన ప్రసవజన్య వ్రాగ్య నాశైన్యమై.

వ. ధాత్రిస్థకర్కటక సంక్రమణ పూర్ణమా శుక్రవారంబున మిత ధ్వజంబునందు శ్రీమ
న్నారాయణు సింహాస నాంశంబునఁ గుమారుం గాంచుటయు.

శా. గర్గస్పష్ట కదాళి ధవళ మాణిక్యస్ఫురి త్ప్రంద్రికల్
గర్భాగార చరష్కగూకదన వింగిక్ర్వన్ చించుబుల్లక్
స్వర్గస్త్రపమదాంబుసల్ గడలు మించం జొం ప్రెఁర్పం జగ
త్స్వర్గో ద్యత్కుమతా నబంధ తమసంపుంబు నొత్తిల్లఁగన్.

వ. అప్పుడు పగవా మచితక్రియ్యం బొనరించి దానిఁ బోషింపుచుండ.

గీ. రామ మిశ్రుఁ డీశ్వరమునికిఁ బుత్రుఁ | డాపదముగట విని సముత్సుకుఁడయి
వచ్చి యుచితరీతి బాలుఁ గాంచి | హర్షవార్ధి నోలలాడుచుండె.

వ. జనకాలంబునఁ జక్రాంకనంబు నారీనమి నామకరణాన్న ప్రాశనాద్యుపన
యనంబు లనియెడి నాలుగుకర్మంబు లాచరింపఁ దగు నీకర్మంబులకన్న ప్రధాన్య
ముగనుఁ జక్రాంకనం బవశ్యకర్తవ్యంబు గావున శ్రీరామ మిశ్రుం డీశ్వరమునిచే
నబ్బాలునకు సముచిత ప్రకారంబున జాతకర్మంబు శేయించెనంత.

సీ. ద్వాదశదివమునఁ దనయుని కానందము తీర్చ్రైన మూర్తిములను తీల
సమ్మార్జన మొనర్చి సమ్మతిఁ గురిసిన మూలమంత్రము జపంబును జరించి
తలఁ గరతల ముంచి ద్యాపకాళుని జపించి దీమ్మట పాప కల్లరాయు
నోకవాజ్మవాదృయు మొలయించుటకుఁ బ్రశస్తముగట నక్షత్రము మధురంబురాత్య
విభుబు నరిసి నాథవిక్రుతాబ్జప్రకా | రముగఁ బేరును ధరింపఁ గోరు
వాఖ్య రామమిశ్రునరుమఁ డీశ్వరి | ముని వారంగఁ బెట్టెఁ బుత్రకునకు.

వ. ఇట్లు నామకరణం బొనరించి పెంచుచు ద్వితీయాచంద్రుండునుం బోలె దినదినప్ర

వర్ధమానుం డయిన యామునాచార్యవరేశ్వరుని యథోచితకాలంబుల నన్నప్రాశనా
ద్యఖిలకర్మంబు లాచరించి యుపనయనానంతరంబున నొక్క వేదవిదునొద్ద వేదంబుఁ జ
దువ నియోగించిన.

ఉ. మొదటిదినంబునం గురుఁడు ముందుగఁ జెప్పిన వేదవాక్యముల్
చదివెను యామునుండు పలుచన్ మఱునాఁడు గురుండు వానిసాం
గోపముగాఁ జెప్పఁ బూన శిష్యుఁడో యిటులొప్పునె చెప్ప నేమనం
బిది పయివాక్యముం దెలుపు మింకననెన్ చదిరయామునుం డటన్.

క. తెలుఁగుపడి వేదవిద్యుఁడు । దిర నిన్నటిచదువు నేను తిరుగఁ జదుఁ
వ్కఁ జెలఁగినా. బలుమఱనవు । డెవ్వ విశువు మిచట నాడఁ దీరదు సీకున్.

మ. అని శంకించియు మున్ను నేర్చిన యది తథ్యంబంచు వాక్రుచ్చునా
తనితో రారని వక్త యట్లయిన వత్సా నిన్న నీకేను జె
ప్పిన వాక్యంబులు చెప్పు నావుడటు చెప్పెన్ సుస్వరం బొప్ప యా
మునుఁ డవ్వాక్యము లప్పుడున్ సుజను లామోదంబు నందెందఁగన్.

క. ఒకసారి చదివి మఱునా । టికిఁ దప్పక చెప్పె నది గణించినఁ గదా
సకల ధరాస్థలి నిటు నే । రిచి శక్యము గాదనిరి పురిం ద్విజు లెల్లన్.

ఆ. పాటిబాలు రట్లు చదువుబాలకుఁ జూచి । నూఱుమాట్లు చెప్ప నోటరాదు
వాక్య మొకటియైన వసివాళ్లు చదువుట । బ్బుర మటంచుఁ జన్న బోయి రంత.

మ. అట వానంద మెలర్ప యామును నుపాధ్యాయుండు గీర్తించి కొం
కట వింతారఁగఁ జెప్పిచెప్పి క్రమయుక్తిన్ నాల్గువేదంబు లా
దటఁ జెప్పం గరిచిప్పసంబులని వేదంబంతయున్ నేర్చి యు
త్కటబుద్ధిం జదివెం దదంగముల నేకన్ యామునుం డప్పుడున్.

వ. ఇట్లు వేదవేదాంగపారగుం డగుకుమారుం జూచి సంతుష్టచిత్తుండై యీశ్వరమునిశా
స్త్రాభ్యాసంబునకు మహాభాష్యభట్టనియెడి యొక్కవిద్వాంసున కప్పగింప నతని
యొద్ద యామునాచార్యుండు సమస్తశాస్త్రంబులు చదువుచుండు నంత.

శా. చోళోర్వీశపురోహితుండు విబుధస్తుత్యానవద్యాద్యవి
ద్యాలక్ష్మీజిత భూతల ప్రథిత విద్వచ్ఛ్రేష్ఠుఁ డుత్కృష్టశా
స్త్రాలంకారవిశిష్ట వైభవుఁడు నిత్యం బక్కడాకాశ్వనన్
భూలోకంబున సుప్రసిద్ధుఁడయి యొప్పుం బ్రాభవంబుం దనర్చెన్.

ఆ. అతనిబారిఁబడిన నధికవిద్యావంతు । లెట్టివారలయినఁ బట్టుపడక
పోరు యుక్తి నిట్ల భూతపూర్వస్థితి । నఖిలసభలఁ బూన్చఁ దగును నిలను.

చ. అతనికి నోడి చోళభువి నందఱు పండితు లేటయేట సం
మతిపడి యప్పనంబులు క్రమంబున నిచ్చుచు నుందు రిట్టిపం
డితులును దన్ముఖంబునఁ గని డెందములన్ వెఱఁబొందియుందు రా
నతులయి రాజ సత్కృతజనంబుల నివ్వియ జయ్యమేరికిన్

సీ. పడినట్టి యక్కియాళ్వానుచే నయ్యేటి యప్పనంబులకయి యర్థభటులు
పంపఁగాఁబడి బహుపండితులను బీడపెట్టియును గ్లాని పేదయైన
భట్టు నయ్యరి కరికట్టిన ధనమేమియును లేమిలేమి నయ్యనఘుఁ డొంటు
బల్కనేరక భయంపడి వడంకుచునున్న యామునాచార్యుఁడు పరమాదరమున
బుణము మీరమున్న గణుతించి యిచ్చిరే । యిట్టి వెట్టిలాడ నేమిహేతు
వనుచు భట్టువలన నవ్విధంబంతయు । విని విషాదకోప వివశుఁడగుచు.

ఉ. కవులము మేము కేవలము గామటకేవల తంత్రశాస్త్రవై
భవులము మేము గాము తలపన్ శిశుపాలవితండ సత్సభా
టవిఁ జటులాపదానయుగ ట్రప్పలివాడి మదేభగర్వగా
రవశమనక్షమోక్తి నఖరస్ఫుట సింహాల మంచుధీరతన్.

గీ. సంస్కృతోక్తి నొక్కచక్కని యార్యపై । వ్రాసి వీరకోపఁగ వలయుధనను
మ్మటై నసెడిదీనిఁ బూనిపురోహితు । నకు నొసంగ నతఁడు నమ్మఁ డనుచు.

క. ఆపత్రిక నట వారల । కైపెఁనిడఁ గొంచబోయి భటు లధిపాపరి
భూపతి పురోహితుం డవ । లేపంబున దానిఁ జదివె లీలవెలయుఁగన్.

ఉ. చదివినదాని యర్థము వసింగ నెఱింగి కలంగి తత్సభా
సదు లదురేమి లేకయిటు సంస్కృతవాణి లిఖించినట్టి యు
న్మదుఁ డెవఁడో కొలాల్గొనఁగ మాసగకాలము బుద్ధి మాకు శ్రీ
సదవునె దీనఁ జామఁడని కొంచెము తోడ రహస్యభాషలన్.

చ. అపుడది యంతయుం దెలిసి యద్భుతముం బటురోష మొప్ప భూ
మిపతిపురోహితుండు సభ మిన్నకయున్న బుధవ్రజంబు ను
గ్రపుగతిఁ దేఁజూచి యలుకం బొమమోడిచి చెట్టవిప్పి ని
ష్కపటత దోఁప నబ్బటులఁ గన్గొని యిట్లను సాంత్వనోక్తిచేన్.

వ. ఇప్పత్రంబు.

గీ. వ్రాసినట్టివానిఁ జూచితి రానవా । తెలుఁగుదురె యటంచు సరవిఁ బలుక
వారిపోఁడు వానిఁ బట్టితెచ్చెదము రా । జాజ్ఞవేగ నొసఁగు మనిరి భటులు.

వ. అనుటయు నప్పురోహితుండు.

శా. ఆమ్మాటల్విని లేచి చోళనృపునభ్యాశమ్మునం జేరి ప
త్రమ్ముం జూపి తలంపఁ బండితులతంత్రం బింతయున్ హానిరా
ధమ్మ్మ చొప్పటికిఁ బట్టితెచ్చి తగుదండం బీవుసేయింప కు
న్నమ్మా పెద్దతనంబు దక్కదని దైన్యంబొప్పఁ జెప్పెన్వడిన్.

వ. అయ్యవసరంబున.

ఉ. రాజపురోహితోక్త మనిరాకరణ క్రమసూచకోక్తుల
వ్యాజగతిం బఠింపుచు జవంబున దాని సహింపలేక వి
రీతయుపత్రలేఖకుని నీడిచి తెండని రాజు చెప్పినన్
రోజుచు నబ్బటుల్ చని రమూనగరుత్థగవేగ మొప్పఁగన్.

గీ. అని మహాభాష్యభట్టుని సన్నిధాన | వర్తి యగు యామునునిఁ జూచి పడిగ లెమ్మ
నిన్నుఁ జోళ నృపాలుసన్నిధికి గొని చ | నంగ నిటవచ్చితిమి రమ్మ నావుడపుడు

చ. వినుచుఁ జనంబు దోఁప నిటుబిల్వఁ బురోహితుఁడేప కింకచే
నరపతి పిల్వఁబంపె ననుమ్రతి నిప్పుడె పోవనేల ను
క్కఱినుని లోఁదలంచి వడిగూమ ... డిట్లని హాసిఁజూచియు
త్తరమిదిఁ జేమి చెప్పనొగిదా యనియుండెను నిప్డు ఱంగనన్.

క. వినాయేలికయాజ్ఞ కద్దువి | ధాయకమే మాకు వేంటనమున మముఁ గొం
పోయెడిపని వచ్చితిరము | రాయేగుడు మీరు నృపతి యొద్దకు మరలన్.

గీ. అనుటయు వారు మాటాడు కొనుట నేని ఫలంబు లెమ్ము ర
మ్మని చంబట్ట నింపఁగలయుంపణు పైఁబడకుందు రేరయం
బున పునమేగి రాజకడ భోగనపిప్పుడు నేర్పురించి వెం
టని దనుదెంక మస్తటభట ప్రతతిం గొని యంచనుగ్రతన్.

క. ఒండొకతోఁ బలుకుచుఁ జను | చుండఁగ నమ్మాటలేమియును విననట్లు
ండెత యామునుడును గురు | దండ మెలఁగె నిరయిల్లఁ దల్లడమందన్

క. దుతగవి భటులరిగి పురో | హితయుతుఁడై తనయ భూతలేశ్వరునకు ను
ప్తతగోషు లగుచు నిట్లని | రతి విస్మయయుక్తి నందరాలించి వినన్.

క. ఒడయఁడుగాఁ డితఁడు మా | కొడఁబడ మియాజ్ఞ కేమరామాచను మనుచుం
గడునీసడించె నిన్న | బ్బుడు తఁడు చావునకు జంకబోఁ డనితో చెప్.

వ. మహాభాష్య భట్టోపాధ్యాయుం డనేకశిష్యులతో నతనింగాచి యున్నవాఁడు మే
మిమపురమే యగుట నతనిం బలాత్కారంబునఁ బట్టితేఁజాలక దేవరకత్తెఱం గె
తింగింప వచ్చితిమి తావకాజ్ఞోల్లంఘనం బెచ్చోట నదృశ్యం బశ్రుతంబును గాదె

చిఱుతవాని యుపేక్షించితిరేని శావక శాసనంబిక చెల్లచోటులం జెల్లనేరదని యొ
త్తిపలికిన నప్పలుకు లాకలించి యబ్బటులతోఁ జోళనృపాలుం డిట్లనియె.

గీ. ఎవఁడు పత్రమిట్టు లెవ్వాఁ లిఖించె వాఁ | డెన్నియేండ్లవాఁడు కొన్నివిద్య
లైన నభ్యసించెనా నిరక్షరుఁడ త | ద్వృత్తిరుద్ధి వానివిధము చెపుడ.

చ. అనుటయు వారలిట్లనిరి యామునుడాముఁడు వైష్ణవుం డతే
షనుకుఁడు భట్టపండితుని సన్నిధి శాస్త్రములెల్ల నభ్యసిం
చు నిగమముల్ షడంగములు ముఖ్యగవచ్చు నటంచుఁ జెప్ప రా
తను పదియేండ్ల బాలుఁడది దప్పిన ద్వాదశ వత్సరుం డగున్.

ఉ. చేరలమీఱు కన్నుఁగవ చెక్కులు నిద్దపుటద్దముల్ బొమల్
మారునివింట్లు వక్త్రము నెలం దులకించెడి సూక్తి యుక్తి తె
వ్వారి కజయ్యముల్ చిఱుతవాఁడని లక్ష్యముసేయ కిప్పుడే
ప్రేరక యుండఁగూడదు నృపోత్తమ యత్నమొనర్పు మిత్తఱిన్.

క. అని భటులు విన్నవించిన | ఘనతేజోవంతుఁ డసదుగా దీతడు వి
న్నని చులుక సేయరా దీ | తని వని కృతనిశ్చయుఁడయి ధరణీశుండున్.

గీ. పల్లకిని దగువారిని బనిచె నమ్మ | హానుభావుని దోడితెమ్మనుచు నవ్వ
డది రాయలింగి సభాసదు లద్భుతపడి | రమ్యశాంతులుగాని ధరాధిపతులు.

వ. ఇట్లు పనిచి యబ్బాలకాంతుం డంతిపురంబునకుం జని తన యగ్రమహిషియుం దా
ను విద్వద్గోష్ఠి నున్నయెడ యామునా చార్య ప్రశంస ప్రసంగసంగతం బగుటయు
రా జిట్లనియె.

సీ. ధరఁ గలపండితోత్తము లెల్ల యాశ్యానుతోఁ దర్క శాస్త్రయుక్తులఁ బ్రసంగ
మొనరించి విజితులై రొండిపారిరి చిన్నపాపఁ డీతఁడు యుక్తిపాటవమున
సామాన్యపండిత జనులతోనైన వాదము సేయలేఁడు విద్వన్మదేభ
కంఠీరవుండు లోకప్రసిద్ధుఁడగు పురోహితునకు ననురూపయుక్తు
లొసఁగఁ జాలు టెట్టులొప్పు నటన్న ల | తాంగి బరికి బాలుఁడని నిరాక
రింప తగఁడు యుక్తి సంపున వీని జ | యించు నీవు నంశయించ వలదు.

క. అని యుద్యుక్తంబుగ నెం | ప్పిన నద్భుతపడుచు నిట్టికేలతనవుఁ బ
ల్కిన ఫలమేమి పురోహితుఁ | గని యోడిన గెలువనగు గావున నప్పుడున్.

క. పతిమాట నైకొనక యట | య్యతివ పురోహితుని గెలుచు టాశ్చర్యంబే
మీతి నశ్వాలుఁ జూచె | రతిరాజు విద్యావిశేషుఁడని యట్టుటయున్.

క. రా కొండబడ కమ్మటం | బీగారత నంబుఁ బల్కి కటికనిన న

వ్యాజక్రియ నొప్పఁగఁ దన । ప్రాజ్ఞానన మరల బలికె రహిరోషమునన్.

గీ. వాదమున బాలుఁ డోడిన వసువుసుఁదన । మూర్ధ్నిలలు సేసుసేతు నీయంగణమున
ననుచుఁ బూని ప్రతిజ్ఞ సేయఁగ నృపాలు । డావరార్ధ్యుతములు దగఁగనిరి మరల.

క. బాలుఁడు గెలిచిన పలుకుల । కేలా నీకర్ధరాజ్య మిత్తు నిజముగా
మేలంబు గాదు నావుడు । లోలనయనయప్పుడప్పలుకుల కొడఁబడెన్.

సీ. జనపతి ననుపఁ జని దగువార లాందోళిక యెక్కి రండు వడిననుచు
పిన యమ్మెలర్ప యామునుని ప్రార్థింప నప్పని కొప్పి యెక్కఁగను చనఁ గపలదు
పలసని తోటివారలు కూకలిడ మహాభాష్యభట్టుఁడు పిన్న పాపడిట్లు
పోఁగూడదని తలంపుచునుండఁ బల్లకి నెక్కి గ్రక్కున గ్రోవ నిక్కి నిక్కి
పార్శ్వములఁ జూపదలు పైపయిని రాఁడ । నరిగి సభయొద్దఁ బల్లకి నరసి డిగ్గి
నఁడిచె సభలోని కుచితయానమున బాల । సూర్యతేజుఁడు శ్రీయామునార్యుఁ డపుడు.

మ. ఘనబాలాదిత్య సమానతేజు శుభచర్యున్ యామునార్యున్ సభా
జనులెల్లం దవునవ్వుగాఁ గని మహాశ్చర్యంబునం లేచ నిం
పొదవం జోళనృపాంతి కాసనమునం దూహించి కూర్చుండె వి
ద్యదిభేంద్ర ప్రాప్తిదసింహపోత మతఁడున్ హ్రేప చూపల్ గనన్.

వ. అయ్యవసరంబున.

ఉ. యామునుఁ డప్పుడట్లు దనయానతి ప్రోయక వచ్చుట న్మదిన్
ప్రేమవలిర్పఁ జోళధరణీవిభుఁ డాసభ కేగుదెంచి తే
జోమహితుం గుమారుఁ గని చోద్యము నొంది నృపాసనంబునం
భామయు చామరంబు లిడపాడి గనుండె వివాదకాంక్షియై.

క. బాలుఁడు జయించుటకుల । తమ్మలలసని వేడుచున్ పిశిక్తప్రీతిన్
జాలస్ఫుట రంధ్రముల న్పా । లునతియు డాచుచుండె వారలనటన్.

గీ. విద్యలనుమానములేక నుద్వేలమతుల । శిష్యులగు పండితులు దనుఁ జేరికొలువ
యక్కియాళ్వాను వచ్చె సభాంతరమున । కొదిగి సభికులు లేచి బహూకరింప.

వ. ఇట్లు వచ్చి తగునెడఁ గూర్చుండుటయు రాజపురోహితు నతనిం గాంచెంగి యా
మునాచార్యుండు చోళనృపు నుపలక్షించి యిట్లనియె.

చ. ఇతనికి మాకు వాదమిటు లిప్పుడు చెల్లెడి పక్షపాతినం
గతులు దలంగి యుక్తినధికత్వము లేర్పడఁ జెప్పునట్టి పం
డితులను నిక్కమేరిచి గణింపుము వాదము చెల్లు చోట్లనీ
గతినావదింతు రెవ్వరును గాదన కిటు సేయుము మిర్యోదన్.

గీ. అనిన శాస్త్రవాదమునఁ బురోహితుచేత | గెలువఁబడని పండితులు ధరిత్రి
లేరటంచు నున్నవారిలోఁ గొందఱు | నేర్పరించె నటనరేశు డెర్పి.

క. పలుమాఱు పురోహితుచేఁ | జలమున జితమగుచుఁ గడు విషాదంబున ధీ
లిబుపండితబృందము క్రమ్మఁ | గ్కలమర బాలునకు జయము గోరుచు నుండెన్.

ఉ. రాజసభాంతరస్థలిని రాజిలు యామునమానిచంద్రుఁ డీ
రాజపురోహితుండును గరంబెటు వాదము సేతురో క్కొ యే
యోజను ముందువాక్య మెవరొప్పఁగఁ బల్కుదురో క్కొ యంచు త
ద్రాజసభాస్థులందఱుఁ జిత్రస్థితి మానము నొంది చూడఁగన్.

వ. నిశ్శబ్దముగా నున్నయెడ రాజుచే ననుజ్ఞాతుండై రాజపురోహితుండు యామునా
చార్యున కభిముఖుండుగా దిరిగి యిట్లనియె.

ఉ. బాలుఁడ నీవు శాస్త్రములపాటవ మేమియు లేనినిన్ను నే
లీల బలుంపఁబూన నగరే నగరింగలపండితాగ్రణుల్
మేలిమె నీసుఖంబులను మెచ్చితి నన్ను జయింతునంచు భూ
పాలసభం భయింపఁడక పోలక నిల్చుట మూఢి యర్భకా.

సీ. అని పాట్లు హాసనిస్వనమొప్పఁ బండితు నవనియె లోకాయతు జైనశాస్త్ర
యుక్తిచయము మాటిమాటికి నీవు చెప్పిన వానినే ఖండింపవలయు నట్లు
నీవు ప్రారంభింపఁగ నేరవైతేని నేనయ్యంగ యుక్తిత్రయంబు చెప్ప
దోషిగాని రిరస్థాపనంబు పణంబు నావుడు యామునుఁ డీవిధంబు
సభికులందఱు వింటిరే సరవిలోకి | కమున యుక్తులమూఁడు పొంకమున నేను
చెప్పెదను వాని నితఁడు మాపింపశాస్త్ర | వాద మొనరింతు సభ్యులాలించి వినుండు.

క. అనుడు నమ్మాట కపుడు | జనపతియుఁ బురోహితుండు సభికులు నల్లా
నవి బుద్ధుఁడుఁ దలలూచిరి | యనూనతేజోవిలాసియామునుఁ డంతన్.

వ. పురోహితు నవలోకించి యిట్లనియె.

క. నీతల్లి వంధ్యగాదు | బ్బూభృతిలపతి సార్వభౌముఁడు ముఖ్యుండు నృపభా
ర్యాతిలకంబు పతివ్రత | యీతెఱఁగున మూఁడుయుక్తు లివి తెలియఁ దగన్.

సీ. అనిన నిరుత్తరుండై నవ్విధ్యూరకయున్న పురోహితు నుదిత మెప్ప
గని యిట్టులనియె యామునుఁడు మూఁడైదేడు శాస్త్రయుక్తుల సభ్యసమ్మతమున
వాదమొనర్తుము మనసనంచు సమస్తశాస్త్రములందు ప్రశస్తరీతి
బూర్వపక్షమె ముఖ్యముగఁ గొంతసేపు సిద్ధాంతనిర్వాహకముగఁ గొంత
సేపు నిర్వాణ వాచాటిశేషయుక్తి | పాటవంబున యుక్తి బెడ్డొచ్చట నశఁదు

తెలిసి గానక మహామగధిం భయంబు । దవరి గనుఁగొన శాస్త్రవాదంబు సేసె.

ఉ. యామునసన్ముఖీరిత సమస్తను శాఖిల శాస్త్రయుక్తులం
బేముఖువించుఁ దా బరిభవింపఁగ నించుకయైనఁ జాల క
య్యామును నమ్మతాంకభవుఁ డంచుఁ దలంచెఁ బురోహితుండు నా
నామత జేత యాతని ననల్పునిగాఁ బరికింపఁ జిత్రమే.

క. యుక్తిజయ మెఱింగి యోగిపండితులు పురో । హితుడుమిన్నకుండు టెఱిఁగియుతను
లప్పుడు చాలవిస్మయముఁ జెంది సంతోష । జలధి దేల్చిర ర్మ్యసరణిఁగరము.

చ. అపుడు పురోహితుం గని నృపాగ్రణి శాక్యవైది కోక్తులం
దిపుడొకకైన విజయుఁడు సేయుము లేమగదా యటన్న ధా
త్రీపయి జనించి వర్ధిలెడి శ్రీపతి యిమ్మహాసియ్యేడేను ని
క్కపునమి క్రొన్నెన్క టొప్పు నపుగాదనఁ జాలడు సే తదుక్తులన్.

క. అని పురోహితుండు వినతుఁడై పలుక నీ । నృపుపాగుఁడయినృపాలుఁ డప్పుడు
యామునాచార్య వారలందఱు బ్రహ్మరథస్థుఁ జేసి మోచుటకు నిదించె.

వ. ఆసమయంబున యామునాచార్యుఁడు చోళనృపాలున కిట్లనియె.

ఉ. ఓయీ సెవ్వాకిఁటిం బఠమూర్తి మిద్దర వీరసభం దిరి
స్థాపన మీ వెలుంగుమగదా మదివాడు పురోహితుండు నా
వోడఁ గుయుక్తి బోధ జితుండనటంచు వచించెఁ గాన యి
ట్లొప్పు దేన బ్రాహ్మణుండు కరమూఁజడ నప్పని మానితం నృపా.

క. అనిన నదటివారలం దెల్ల యామునా । చార్య వత్సలత్వ సంపద గని
కీర్తి బహువిధములఁ గొనియాడి రాధ్యులన్ । సురలనుతిరవంబు బెరసి ప్రబలె.

వ. తదనంతరంబ రాజశాసనంబు సముత్సాహపూర్వకంబుగా నంగీకరించి పండితులంద
ఱు సముచితప్రకారంబున యామునాచార్య బ్రహ్మరథస్థుం జేసి పురవీథుల నమే
యవైభవంబునఁ ద్రిప్పి వెండియు సభకుం జని తగుతెఱంగున సమాసీనులై సమస్త
పండితేంద్ర పూజితుండై యామునాచార్యుండు బాలసూర్యుండునుంబోలె వెలుఁగు
చు కన్నులారం గనుంగొని రాజమహిషి భాష్పంబులు నేత్రంబులం దొఱుఁగ నుత్సా
హానందంబునం బొంది

క. యామునాచార్యుని వేగ నంతఃపురమునకు రప్పించి వని ట్లు రక్షణంబు
సేయుంగఁ గరుణ వెంచేసిన గురుచంద్ర యని పేరెలుంగు సొంపారఁ బిలిచి
చేతులఁ సుద్బ్బి సంప్రీతిఁ గౌగిటఁ జేర్చి నాయ్యంతిభాగ్య మేమనివచింతు
నప్పటికంంది రత్నాగతగురుఁ డనుచేసి యామునునకు బెరసె నత

మున్న దారహాస్యమున భార్యతోఁ జేసి । నట్టిప్రతిన దీర్ప నధికభక్తి
నృపతి యుత్సహించి సపరివారుఁడయి యా । మునునకిచ్చె రాజ్యమునసగంబు.

వ. ఇట్లు ప్రతిజ్ఞాపూరణం బాచరించి పాలున కర్ధరాజ్యం బిచ్చుటకు రాజమహిషి సంతోషించె నంత యామునార్యుం డర్ధరాజ్యంబున కధికృతుండై తిరుపురంబునకుం జని సకలప్రజారంజకంబుగా రాజ్యపరిపాలనంబు సేయుచుండె.

సీ. విద్యాధిరాజుశకవిభవు నిర్జితచోళనృపపురోహితుమాని మనోనా
రాభినవానఘు యామునరాజపదస్థు సానందము నందనుని బాచి
యీశ్వరముని చంద్రుఁ డింపారఁ దగు తెఱంగునఁ బెల్చి యొనరించియనుదినంబు
తత్కృపసత్కృతి దద్దయుఁ బానంద జలధిఁ దేలుచుఁ దనుజనులు వొగడ
కొంతకాలము బుచ్చి వైకుంఠమునకు । బ్రాప్తియగుకర్మ కళనూని తనుగ సుతుఁడు
జనకునకు బ్రహ్మమేధసంస్కారపూర్వ । కముగ నభ్యును్నాంతికర్మములు చేసె.

క. శాస్త్రత్యాగమునం దవ । ధాత్రినకలజనులు సమ్మనంబు నఁజేలం
ధాత్రింబాలింపుమ సుద । శ్రీ తుఁడు యామునుఁడు తిత్సురిక్ విలసిల్లెన్.

వ. అంతఁ గొంతకాలం బరుగఁ దనపత్నియందుఁ గ్రమంబున వరరంగుఁడును శొట్టపూ ర్ణుండు ననునిద్దఱుపుత్రులంగని యామునార్యుండు కేవలరాజభోగైక పరాయణుండై మహేంద్ర విభవంబునం బ్రవర్తిల్లుచుండుటయు.

ఉ. యామునుఁ డర్ధరాజ్య విభవాతిశయంబునఁ గ్రాలుచున్కి ని
ష్కాముఁడు రామమిశ్రుఁడు తగం విని గ్రామ్యసుఖైకసక్తుఁడై
సేమము దక్కఁ బోవ నడచెం గలఁ గాంచి కరఁగించి యింక నే
నామహనీయు వైష్ణవమతాంబుధి చంద్రుని జేతునంచుఁ దాన్.

ఉ. సాయనికూర్మిఁ బ్రస్ఫుటకృపార సవార్ధి యతండు వీర నా
రాయణపట్టణంబునకుఁ గ్రక్కున బోయి విరాజితోన్నతీ
సాయిత చిత్రరత్నమయ బంధుర యామనిరంతిరే కృతా
ధ్యాయతయత్న చారిమను జాందితపీఠకఁ జూచె దవ్వుగన్.

మహాస్రగ్ధర. ఒకచక్కం రాజకార్యాను పరమతిరహస్యోక్తు లావారలం జే
ల్లోకశ్రేష్ఠం గ్రామకుత్రాస్యకుశయ కరణోద్యుక్తులై వారి జేరం
బోకచోటం మహాపూర్వోద్యుచిత కరణకృత్యోద్ధురులై వారి నొండొ
క్కొకచాయం గర్తకర్త్రాగుడితి వచన ముద్యోగులై వారిఁ జూచెన్.

మాలిని. వ్రజనవరకుసంగం[illegible] వచ్చి లోచాప్తు చెంచి
న్నకుల హాయరథే భోదం విశాంభోళి కాయుల్

పౌరజనులు గణింపఁగ వీధులం బిండియుండఁగన్.
మరలి తనక తత్సద్మమూర్తిమూర్తిన్ సహించెన్.

లయగ్రాహి. స్ఫాటికబహిరంగణ విసారితటి దాభతర వారిరుచి మీలితశరీర చయచక్షు
స్సారసవిలోకన కృపారస వికాసిత శరీర సకలాభరణ హారసముదాయ
స్ఫారకరకుండల విచారకలనాగ్రఖచరామరకర గానిమిష వారకమనియ్యా
దారనుతి వాక్యరవపూరితనభోంతరచరోరులగుకూతులనుధీరగతిఁ గాంచెన్.

తురంగఖురపుటవృత్తము. పదములధారుణిఁద్రవ్వుచు మోరలు పైకిడి లాలలుఁగ్రక్కుచు దా
మొదగక సాదులు కళ్లెములం జనవొప్పఁగఁ బట్టుట గైకొనిన
త్పదవిఁ జరింపుచు దివ్యులు మెచ్చు సుదార విభూషణరోచులు నీ
రదచలచంచలలం దులకింపఁగ రాజిలు వాజులఁ జూచెనొగిన్.

మత్తేభము.
శుండాదండ నిరంతరోర్ధ్వ సరవాశుక్షిప్త బిందూచ్ఛటా
పాండుస్థూల మణీంద్ర వప్రతటి దాఘస్వానఘూకల్ప రు
ఘ్రండాంచద్ఘన విగ్రహా ర్తనిత ఘీంకార స్వనోద్దండ వే
దండ శ్రీ ప్రచల ద్విలానముల మోదం బేది వీక్షించెఁ దాన్.

రథపదవృత్తము.
పడిగల నలుపగు వాయవములఁ జొ
ప్పడి సురపతి వరవాహనములు వా
పడగలు గొడుగులు భాసిల నర్థ్యో
రొడలను దనరు రథేంద్రములఁ గనెన్.

పంచచామరము.
ఘనుండు రామమిశ్రుఁడట్లు గాంచి యించుకైన నే
గ చేరకింగ దుంపకుంబు గాని మర్త్య సాంద్రవ
ర్తసివ్యథం సహించి యోగి దర్ప వాగ్భటచ్ఛటా
వనాన్య దుష్ప్రవేశమైన ద్వారదేశముం గనెన్.

మత్తకోకిల.
చూచి వైభవ మెంతగొప్పని చోద్యమొందక సాచ్చి దా
వేచి మెల్లన నేగినాలుగు విప్రకత్యలు దాటి లో
చాచ గాఁబడి యుండు పత్తలి యామునార్యుని యాజ్ఞకై
కాచియున్న యనేక భూముఖ్యాధికారులం గని మెల్లనన్.

ఇంద్రవజ్రము.
దాటారికల్ ద్వారము దాటి పోని
కేవంక నర్వజ్ఞుని సేవ బాఱుం
బోవల్లగా దిగతిఁ గోలదంచుం
భావించి నొందారఁ దుపాయ మొక్కన్.

మంగళమహాశ్రీవృత్తము. పాకకళనంబునకుబల్లిదుడితోయంచటుకు పాకకరుణాఁడిహితవ్యాప్తిం
శేకొనకుమహాత్మ్యబునశేఖరుఁడ వాదఠనిశ్చఁయత్వ శీకరయత గౌరా
రాష్ట్రమతివానరమంత్రాముననశిష్ట పొందయుపెలుపుమంచుగమునేడఁ
పాకకరుడఘ్నముని ప్రార్థనము గైకొనిశ్యరంబలి పెట్టినిచ్చెదూ ॥౯.

ఉపేంద్రవజ్రము. అలర్కశాకంబు ప్రియంబుగా నే
ములోన నాహింతయు ముఖ్యవృత్తిం
దొలంగి పొమ్మ చ్చట దూరరా ద
న్యా లింకనం జాతఁడు నాదిచెప్పెన్.

తరల. అనుటయున్ కులభంపు కార్యమటంచు ప్రీతిలి యూతనిన్
వినను మెప్పుగఁ జూచి బిడ్డని శేగ మేగి గురూత్తమం
బెవయఁ గొంత యలర్కశాకము చేర్చి తీర్చ పటంబునం
ముచి దిశట్టి పరాజనేత్రుని ముఖ్యశిష్యుఁడు నర్కుపుర్.

కవిరాజవిరాజితము. పనిపడి ప్రొద్దుటివేళ కెవంబని పాకకరుంగని గుప్పెదుహా
ర నిపుణు దచ్చితి నీశము పూర్చి గరంబు దిశస్థితి వంచుచుటం
చును ముదియుం దిన ధీపివనం బని యూపుచు దానినొసంగిన దాం
డన మెంగ పోడి యతండది గైకొని పార్ల్యుల చెయ్వులసద్ధితముల్.

ఉత్సాహ. అనుదినంబు నిట్లు దెత్తు యూమునందు దీనినిం
బానర పారగించునట్లు లోకసేయుమంచు న
ద్వినయమొప్ప నమ్మహాత్మ వేడి రామ మిత్రుఁడే
గిఁ దటు శ్రీ కొప్పి పాకపూర్యకారి కూరిమిన్.

నర్కుటము. అనుదిన మాతఁడిట్లు వినయంబున దెచ్చెటి కూ
రనుగదుఁ గూర్మి దోషఁ బదిలంబుగ చేర్చి వెనం
బనిపడి దానియందిదగ పాకకరుండును దా
మునఁ దోఁగి పారగించునటు పూని యొకర్తుఁ దమిన్.

వసంతతిలకము. శ్రీరామ మిత్రుఁ డొగి నుచ్చితమూత నిత్యం
బీరీతి పాటుపడి యర్కద నిచ్చుచుండం
బీరెవ్వ రేమనుక దైవ భద్ర రంగుం
బాలింపరై రొకరు దైవబలప్రవృత్తిన్.

ద్రుతవిలంబితవృత్తము. ఇటులిట్లు కొనియిచ్చుచు నర్కశా
కటముఁ దోఁక మహామతి పాకఁ దు

త్కటమహాశరీరాఖ్య మెలర్పఁ బ్ర
స్ఫుటమతిం దలపోసె యథార్థవిత్.

మత్తకోకిల. అయమానము లిట్లు సేసర సాదరంబున నిత్య మి
ట్లుర నిచ్చుచు నుంటి సెప్పని గోరవచ్చితి వంచు నె
వ్వార లెవ్వఁడు బల్కు లిప్పలు వైభవంబులఁ గూరు సం
సారికుల్ హితమేమియుం గనఁజాల రుద్ధతవృత్తులై.

ఉపేంద్రవజ్రము. అలర్కశాకంబు ప్రియంబటంచుం
దలంచి యేఁ దెచ్చితి దానఁ గాప్తుం
దలంప డియ్యామునఁ డివ్విధంబా
కలించఁ జేకూఱ దే కార్య మెట్లున్.

సీ. అమిత వైభవముల నాత్మహితంబగు పనిసేయుమటంచి యామునుఁడు మెలఁగ
నితని సన్మార్గసంగతుఁ జేయ మానపల్క మునుంచి సేవటు గాచియుంటి
నెన్ని నాళ్ళిట్టుల సేవ సేయుచున్న నిబ్బంగి నెవ్వరు నేమి యనరు
గావున నింకకాకం బిట్లు దెచ్చుట నాగ్గైదు నాళ్ళు మానంగ వన్న
కారణ మిదియై యామునాచార్యుఁ డర్థిఁ । బిలువనంపడె యంచు లోఁదలఁచి నిశ్చ
యించి యటుక్కర దేకట బొందియుండె । నరవిశారద వేర్పడలచి యాచార్యగూర్తి.

వ. అట్లు శ్రీరామమిశ్రుండు చతుఃపంచదివసంబులు ఇచ్చి తన్నెవ్వరు బిలుచుట లేక
న్నై దాన చనిరుదవని వెండియు నలర్కశాకంబు గొని యప్పటి యట్ల పాకశా
ల కరిగిన నమ్మహానుభావుం జూచి పాకకరుం డిట్లనియె.

గీ. యామునునకు నిష్టమని నీ వెఱింగి యు । న్నాళ్ళనుంచి తెచ్చి నాలుగైదు
వాసరములనుంచి తడఁ గూరదేకున్న । కేమి కారణము బుధేంద్ర చెపుమ.

చ. అనుటయు రామమిశ్రుఁ డిటు లానతియిచ్చెను యామునార్యభ
త్త్యుని గ దలంచితే వనుసమున్నతి నిప్పని సేయ మాన నా
మనని టు జేరి కాంక్ష తలుమాటను దర్పము యంబు గాచి యుం
టి గనుడు నట్లు చెప్పి మగుడన్ వెసపాకకరుండు చూడఁగన్.

వ. అంత నద్దినంబున భోజనావసరంబునఁ దచ్ఛాకం బారగించుచు యామునాచార్యుఁడు
పాకకరుంబిలిచి సాదరంబుగా నిట్లనియె.

గీ. అరగెలలనుంచి యనఁదినం బిచ్చిత । కూరశెట్టు దీవు కోరకున్న
నదురు నాల్గు దినము లెడకేసి తిష్టమా । తిరిగి యట్లు సేయ హేతువేమి.

గీ. ఇంతపర్యంత మిది తెచ్చి యిచ్చుచుండు । చుండె రీతిని నది దేక యుండ నిప్పు

ఏమి వచ్చెను విన(ఁ)గ నేని చెప్పు మనుచు యామునులకు నిట్లనియె నతఁడు.

ఉ. కారణ మెద్ది చెప్పక యొకానొక వైష్ణవు డెచ్చి నిత్యమి
కూర ప్రియంబు మీకనుచుఁ గోరిమి నొసఁగుచు నెప్పుడిచ్చుటం
జేరకయాతఁ డీవనుచు జేరెను [illegible] వేడు కెసఁగన్
క్కారణ మేమటంచు నను గం గని రెంతయు విస్మయంబునన్.

వ. అలక్కూరాకం బిచ్చు మరలి చనుచు నమ్మహాత్ముండు నాతో నిట్లనియె.

క. యామునభట్టుగారు తలఁపకుఁ । మా మేమిటు సేయ మాన మామనుగను
స్వామియనుజ్ఞను సమయం । బేమునిరీక్షింతు మనియె నెద్దియు పలఁకక.

క. తమవృద్ధుఁ డయ్యె వడిని । యెడఁగూరిమి వచ్చెకాక మిచ్చుచునుండం
బనుగుఁ దనంబున నెక్కుడఁ । బడియుండెనా కూరదెచ్చు పతికిన్యాడనిక.

ఉ. అనవుడు యామునార్యుఁడు మహాద్భుతమొంది యలక్కూరాక థ
త్కణమునఁ గొంతఁ జ్ఞానము పొనంగుట యిట్లు దలంచె నాపయిం
గనికరమొప్ప వైష్ణవుడొకానొకఁ డిప్పటి బూని నారసిం
గనియలరించకిట్లు వృథగా దివసంబులు పుచ్చుటొప్పునే.

వ. అని యూహించి యప్పాకకరు నవలోకించి యిట్లనియె.

సీ. బనుగు వైష్ణవుండు పని చెప్పకట్లు ని । త్యము కాక మొసఁగ నయ్యెయు మాను
మనక గొనుట యుచిత మగునె యఘ్నుని చేఁ । గూర నిట్లు పుచ్చుకొనుట నగునె.

క. తడచన్న కార్యమున తే । వెడవగచిన లాభమేమి వేగిన యెడ న
బ్బుడునగు వైష్ణవు నారసి । వడిఁ దోడ్కొని రమ్ము వైష్ణవప్రాథమికా.

వ. అని యాజ్ఞాపించి యామునాచార్యుండు తద్దర్శనలాలసుండై యారాత్రి గడుపుటయు.

క. కరుణాసాగర లక్ష్మీ । వర పురుషోత్తమ సమస్త వైష్ణవ హృదయాం
తర దేశ సౌఖ్యకరము । దర యోగిధ్యేయ నిగమ నిత్య ప్రణుతా

మాలిని. సుమతవిజయ కృత్స్న గుణ్య రామానుజాది
క్రమ విరచిత నిత్య ద్రావిడోక్త్యాద్య వేద్య
స్ఫురిత పరిచరోన్యద్వైష్ణవాగ్రేసరాంత
ర్భ్రమిత మన్మథ శా విస్ఫార కారుణ్యమూర్తీ.

గద్య. ఇది శ్రీ మద్వధూలసగోత్ర వెంకటాచార్య సదాచార్య
కృపాపాత్ర ఆత్రేయసగోత్ర పంగిపురి సీతారామ
విరచితంబైన యాచార్య రత్నహారంబున
పూర్వాచార్య ప్రశంసయందు ప్రథమ
తరంగము.

ఆచార్యరత్నహారము.

పూర్వాచార్యప్రభ.—ద్వితీయతరంగము.

క. శ్రీరంగరముఖ స్థలవి | స్ఫారవిభవలక్ష్య యోగిజనవంద్య జగ
త్కారణ నారాయణ ల | క్ష్మీరమణ జగన్నివాస కేశవదేవా.

వ. అవధరింపుము భట్టార్యుండు మాధవదాసున కిట్లనియె. నట్లు యామునాచార్యుండా
రాత్రి బుచ్చిమఱునాఁ డరుణోదయంబున నిత్యకృత్యంబులు దీర్చి ఫలాహారుంజే
చుటకుఁ గోరుచుండె నప్పుడు నిర్వర్తితాహ్నికోచిత క్రియాకలాపుండై యె
ప్పటి యట్ల తచ్ఛాకంబు దెచ్చిన శ్రీరామమిశ్రుం జూచి పాకకరుండు తదాగమ
నంబు తగు తెఱంగున యామునాచార్యున కెఱింగించిన.

గీ. అంతిపురమున కాతని నాదరమున | దోడి తెమ్మని చెప్పినంతలోన మొప్ప
యామునుండప్పుడొక్క దివ్యంబు విజన | మైన స్థలమున నుండెఁ దానతనిఁజూడ.

చ. అనుపమభక్తి యామునుని యానతినాతఁడు వోయి రామమి
శ్రునిఁగని పేదవైష్ణవుడ చూడుము నీవెత నేను దీరు యా
మునుఁడిపుడేగి నన్నునిఁక బొందుగఁ దోడ్కొనిరమ్మటంచుఁ బం
చెను జను దెమ్ము తేగ ఫలసిద్ధికి నీకిచటం గొఱంతయే.

సీ. అని పాకకరుఁడు సొయ్యి మిగుల్పఁ జెప్పిన విని రామమిశ్రుఁడు వేలవార్ష
మునఁగ నిట్లనియె నోహో మహాత్మ యామునుఁ డన్నడిగెనే పుణ్యాదివన
మిది పదపదమని యోగికత్యంత రసతలుల నప్పాకకరుఁడు దాను
దనరాక కోరి యుంపున విజనస్థలంబున నొంటినున్న యామునునికడకు
దగువిధంబునఁ జనుదు నతండు తేచి | సాగి ప్రణమిల్లి యుచితోపచార పూజ
చేసి తద్దివ్య తేజోవిశేషమునకు | విస్మయముఁ జెంది యిట్లనె వేడ్కనిగుడ.

వ. మహాత్మా మీ రెప్పటికైనఁ జూచ్చుటి కుప్పికపూర దెచ్చుచుంటిరి భవత్పూర్వికంబుధ
నంబయిన క్షేత్రంబయిన గ్రామంబయిన మఱియు నెద్దియయినఁ బ్రియపూర్వకంబు
గా నొసంగి కృతార్థుండ నయ్యెదననిన యామునాచార్యుని మృదుమధుర వచనరచ
నా విశేషంబునకు సంతోషించి రామమిశ్రుండిట్లనియె.

గీ. వేఱుకోర్కి లేదు నను మునిపెద్దలా | ర్జించినట్టి ధనము చెలిమి నాయ
ధీన మయ్యెఁ గానఁ దెలియఁ గాన్పింపఁగా | వింపవలసె సమయవీక్షణంబు

మ. వినుమెవ్వారలు వేదశాస్త్రమిగులన్ వీక్షింపఁ బాపంబు గొం
దురు నిక్కం బటుగాన నీసమయ మెంతో కాలలం బొప్ప ని
ట్లనయంబుం గనుఁగాచియుంటి మిము నిట్లర్థించుటల్ మాధనం
బనుమానింపక మాకుఁ జూపుటకుఁ నర్థించితియున్ యామునా.

క. పనివడి నీపైతామహ | ధనమేవ్వాగి నీకుఁ జూపుదాఁక నమునినం
బును నమ్ముచుండు నీకడ | కనిశము నన్నాగకుండ నానతిఁయీవే.

వ. అని యివ్విధంబునఁ దనకు ద్వారనిరోధంబు లేకుండ ద్వారపాలకుల కాజ్ఞాపించుమని ప్రార్థించు రామమిశ్రువదన సుధాసదన బింబంబుగ నిజవిలోకన చకోరంబు లత్యాదరంబున నోలయ యామునాచార్యుఁ డప్పని కంగీకరించి ద్వారపాలకుల పిలిపించి యమ్మహానుభావుండు మాకాచార్యుం డీయన యిచ్చటికి వేంచేయునెడల సమయాసమయ భేదంబులు లేకుండ లోనికి రానీయవలయు నని దృఢంబుగా నాజ్ఞాపించుటయు నంత.

క. శ్రీరామమిశ్రుసంగతి | యారంభంబయిన యామునార్య మనము జ్ఞా
నాహూతంబయి పెరిగెను | వారిజహితు జూచి పెరియు వారిజముగతిన్.

వ. అయ్యవసరంబున.

సీ. యామునాచార్య వత్యావసరంబున రామమిశ్రుఁడు శిష్యని వ్రీతమార్గ
మెచ్చటికేనియు నేగి యుత్తరవినోదయ వేళనిత్యకృత్యములు దీర్చి
సిరిమించు ద్వాదశభద్రోర్ధ్వపుండ్రములు తేజోవిశేషప్రదీప్తమయిన
శుభవిగ్రహంబున శోభిలఁ దులసీపద్మాక్షమాలల నురము మెఱయ
విమలమగునీవు కావివస్త్రముల రుచులు | పింక చెలువుల నీన భావించి తనదు
కుడికరంబున గీతార్థ కోశమొకటి | బట్టి వేంచేసి యామునుభవనమునకు.

వ. ఇవ్విధంబున శ్రీరామమిశ్రుండు యామునాచార్య గృహంబునకు జనుగునవసరంబున.

చ. సముదిత బాలసూర్య విలసద్రుచివిశ్రుతుఁడు రామమిశ్రుని
ల్లమనుజు లింపుగాఁ గనిదొలంగుచునుండిరి ద్వారపాలురుం
గ్రమమున రెండు రెండు పుకరంబుగ లోనికిఁ బొండటంచు హ
స్తములు మొగిడ్చి సద్వినయసంపద చెప్పుచునుండి రొప్పుగన్.

క. వారలవినయోక్తుల కరు | ణారసము కనద్విలోచన ప్రస్ఫుట పం
కేరుహముల నద్వేలం | బైరాగిల రామమిశ్రుఁ డరిగి పనివడిన్.

ఉ. యామును డున్నచోటికిఁ బ్రియంబొలరం జనునంత నమ్మహో
ద్ధాముని వచ్చుటం గని యథావిధి లేచి కృత ప్రణాముఁడై
యామునుఁ డర్ఘ్యపాద్యముల నాదర మొప్ప బహూకరించి వా
చామృదువృత్తిఁ జొప్పడఁగ సయ్యనఁ జేతులు మోడ్చి యిట్లనన్.

క. నాపయి నిర్హేతుకకరు | ణాపరులయి మీరు మీర నాయింటికి నే
డీపగిది వచ్చుటన్ తా | పత్రయ వారము గాదె ధన్యోత్తంసా.

గీ. పట్టుముడుల భాసిలి నీపాణి | పంకజమున నొక్కభవ్యకోశ
మల్లసిల్లె వైష్ణవోత్తమ దీని నా | మంబు నాకు జెప్పుమా కరుణను.

సీ. అనవు విని మనమున నింకనరయించి రామమిశ్రుఁడు కృపారసము చిలుక
బలికె నిట్లని వేదములయందుఁ బురుషసూక్తము పురాణముల నుదారమైన
విష్ణుపురాణము వేదతుల్యంబగు భారతంబున బరబ్రహ్మ సదుప
పాదితంబులు కృష్ణభాషిత గీతలు ధర్మశాస్త్రముల నెంతయును మాన
వంబు నందఱు నత్యుత్తమంబు లందు | నెంచి దర్శితలివిభక్తి ననగ సదుప
దేశపూర్వకముగా ననుదినము చదివి | యర్థమరయుదు రార్యులు యామునార్య.

గీ. అనినయామునార్యు డదియుఁ దాశ్రీరామ | మిశ్రుచేతఁ జదువ మెలపు నిగుడ
నిట్టులని యొకతఁ జేసె నొయని | రామమిశ్రుఁ డాదరమునఁ వినగ.

వ. మహాశాస్త్ర యష్టాదశాధ్యాయాత్మకంబును బరతత్త్వార్థమంజరియు నయిన యిబ్భగ
వద్గీత నాకుపదేశించి తదర్థం బొనరింపవలయు దయాపరులగు మీవంటి మహానుభావు
లకు సంసారిక సుఖంబుల నిరంతరంబు దగులు వడియాత్మహితం బెఱుంగని మాబోం
ట్లయెడ నిర్హేతుకకృపావిశేషంబున వరని యరసి రక్షించుపని స్వభావసిద్ధంబుగా
వున శిష్యుండగు నన్నుం గృతార్థుం జేయు మనిప్రార్థించు నాథపౌత్రుపలుకు లెట్ట
కేలకు నొడంబడుచు నతి గోప్యంబకంగీకరించి రహస్యంబు గాదినంబున కొక్కయధ్యా
యంబు చొప్పున నష్టాదశాధ్యాయంబు లష్టాదశదినంబులకు గ్రమంబున శ్రీరామ
మిశ్రుం డుపదేశించుటయు.

గీ. పదులు వెలువ శుక్లపక్ష ద్వితీయామ్ము | తొంసకళలు బోలె యామునునకు
మనసజ్ఞానభక్తి వైరాగ్యములు వృద్ధి | బొందెనంతకంటెకుం దలంప.

క. పదునెనిమిది యధ్యాయము | లెవనమ్మవ మొదవ వినిగ్రహేకవృద్ధలి నీ
ర్మదుఁడై యామును డగ్గురు | పదముల బ్రణతుఁడయి యిట్లు పలికె దృఢోక్తిన్.

క. ధనగేహాదులపై మమ | తను కర్తవ్యంబు బ్రహ్మతత్త్వధ్యానం
బని తెలియక మోహావిలు | డనదగు నే నిన్నుఁగని కృతార్థుఁడనైతిన్.

వ. ఇంకను విశేషార్థంబు వెల్లడింపవే యని యభ్యర్థించిన యామునాచార్యుం బ్రసాద
మధుర మందస్మిత సుందర వదనారవిందుండై కటాక్షించి శ్రీరామ మిశ్రుండు
చరమార్థంబునవిశేషంబుగా వెల్లడించినసంతుష్టాంతరంగుఁడై యామునాచార్యుం డిట్లనియె.

ఉ. తుచ్ఛములైన గ్రామ్య సుఖదుఃఖములన్ నరకంబు బోలికన్
దుచ్ఛ మనంబుగానక దగుల్వడి ద్రుళ్ళితి నింతదాక నీ
స్వచ్ఛవచో విశేషసుధ సారెకుఁ ద్రావుట దుష్టకాంక్ష తా
పచ్ఛమ మయ్యె తావకకృపా మహిమంబిది యార్యశేఖరా.

క. దారాత్మజ పరివారా । గారాదుల నన్నిటిని సుఖంబుగ దమినిం
దారఁ విడచి నీతోనను । దేరనముద్యుక్తుఁ డనయితింగురు చంద్రా.

గీ. ఆత్మహితములుగా ననిత్యము లనుత్త । మంబపాయసహస్ర యుతంబులైన
గేహదేహములందు సంగితయగు నెల్ల । పాదునూళ్ల గుణాలునఁ బడుటగాదె.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నిర్వేదించు నాథపౌత్రు నాలోకించి శ్రీ
రామమిశ్రుండు

ఉ. ఈకడచన్న కార్యమున కీవడలం బనిలేదు. యామునా
నాకడ నీకితా మహాధనం బమరెన్ విను దానినీవు వేఁ
జేకొనుమంత నీవలన శ్రీమద వైష్ణవ దర్శనంబు ని
ర్వ్యాకుల వృత్తి భూమి వెలయుంగల దప్పని సేయు సత్వరన్.

సీ. అనుటయు నయ్యామునాచార్యుడు కడు బ్రియంపడి శ్రీపతిగుణానుభవమునకల
ప్రతికూలములగు దారకుమార పరివార మందిర ముఖ్యసంపదల నెల్ల
యహలుతుచ్ఛములుగ నేర్పడ నెంచి వర్జించి యనుకూల మగుతత్ వరసిగ్రహము
నిగ్రమించిన కార్య నిర్వాహకంబయ్యె ననిరామ మిశ్రుడవాప్తహృష్టు
డగుచు నాతని దోడ్కొని యర్థ్యగమన । మధుర రంగపురంబున కరిగియుదయ
కాలమున వేడ్క కావేరి గడిసి నీర । మాడి సమ్యగ్ధృతోర్ధ్వ పుండ్రాంకుడగుచు.

క. పురిలోని కలిగి రంగే । శ్వరు నిలయముసొచ్చి యాపవరలావణ్యా
కరుడయిన రంగనాయకు । నరుదుగఁ జూపించె యామునాచార్యునకున్.

శా. దివ్యత్పుంవరమూర్తి విస్ఫురిత సత్తేజో విశేషంబు ద్రా
ఘ్వవ్యం బొనరి నాథపౌత్రుఁడు కృపాపాథోధి శ్రీశం సదా
భవ్యం రంగపతిం గనున్నఖ శిఖాపర్యంత మీక్షించి య
న్యవ్యాపార పరాఙ్ముఖుం డగుచు సాష్టాంగంబుగా మ్రొక్కుచున్.

వ. సముచిత ప్రకారంబున శ్రీరంగనాథు ప్రసాదంబునకుఁ బాత్రుండై యుద్దేశ్యపెడ

నిరవధిక ప్రేమ పాత్ర వశ్యంబునర్థ జెంది యున్న యుమ్మాయమునాచార్యునకు శ్రీ రామమిశ్రుండు శ్రీరంగ నాథుకు పాదపద్మయుగళంబు జూపించుట్లున్నిదెను.

క. మీపూర్వులచే యీనిధి । ప్రాపని యనుభూతమయ్యె భాగ్యంబుగ నీ
వాపగిది తదేకమని । షాపదమిం బరగు మఖిల జనహిత మొప్పన్.

గీ. అనిన నూఱడిలి మహాప్రసాదంబని । యప్పుడు రామమిశ్రు ననుమతమున
సన్యసించె సకల సంపదల్ మృషలుగ । దలచి యామునుండు కలక దేరి.

వ. ఇవ్విధంబున.

సీ. సానబట్టిన వజ్రసామ్యము దోపఁదురీ యాశ్రమస్థుడై ప్రీతి నెల్ల
వేళల రంగేశ విశ్రుత సద్గుణానుభవ సంజాత సంతోష మొలయఁ
దీంపిచు యామున దేశిక చంద్రుడు మహాపూర్ణ ముఖ్యశిష్య వ్రజంబు
చేరిభావించి విశిష్టభక్తి యెలర్స నాశ్రయించిరి తదీయ ప్రభావ
మఖిల దిశలఁ బ్రస్ఫుటంబయ్యె వైష్ణవ । దర్శనంబు వృద్ధిఁబొందు చుండె
నదియు గాక బుట్టినట్టి మహాత్ముల । చిత్రచరిత వింత జెంద నేల.

మ. అని భట్టార్యుడు బల్క నమ్రుడయి యత్యాసక్తి వేదాంతి యి
ట్లనియెం సద్గుణసాంద్ర యామునుని పూర్ణార్యుడు లక్షించి చే
రిన చందం బిసుమంత దెల్పితివి ధాత్రిం వార లేనిక్క మా
రుసి యంశంబున నెవ్వరెం దుదయమైరో యేర్పడం జెప్పవే.

గీ. యామునుడు సన్యసించఁ దదర్ధరాజ్య । మెవరిపాలయ్యె పుత్రాము లెట్టులైరి
యరయుచోళాధిపతి యెదదగ్రమహిషి । యెట్టిగతి జెందిరదియు నాకెఱుగ జెపుము.

క. అని ప్రశ్నము చేసిన శి । ష్యుని ముఖపద్మమున దనదు చూపులోలయఁగ
గ్గొని కూరేశ కుమారుం । డనూన కరుణాతరంగి తాత్మ్యుం డగుచున్.

వ. నీ వడిగిన చందంబున మహాపూర్ణ ప్రభృతుల యవతారంబులు మొదలగునన్నియు సంక్షేపప్రకారంబున జెప్పెద వినుమని యిట్లనిరి.

చ. పమగుడు దివ్యసూరులు కృపామతి గోదయు బ్రస్తుతించి రిం
పావన రమాసఖుండు సకలోర్వి వెలుంగు పారిష్ఠలంబులం
బావలుట కెక్కుడై యుంట భూరి విభూతి వెలింగ నట్టి న
త్ర్పవ మగు రంగపట్టణము భాసిలు భూవలయ ప్రసిద్ధమై.

సీ. అప్పరత్రిశ్శత్తమునందు భారద్వాజ గోత్ర బృహచ్ఛద కులమునందు
కుముదాంశమున సంభవమునొంది శ్రీమహాపూర్ణార్యుఁ డతివేగమున సమస్త
నిగమాగమార్ధములన్నియు నభ్యసించి దాఁ బుండరీకాక్షు నాముని గుమారు
వత్సుగా బు సమాఖ్య నాత్మజగనే యంతే యామునమునిని వైభవా తిశయము

గొంచి యాఙ్గురువుల నాశ్రయించి చాల | ధన్యుఁడయి శ్రీపరాంకుశదాసుఁ డనెడి
దాస్యనామంబు గను ప్రసిద్ధుఁ డగుచుండె | దంగ శ్రీరంగనాథాంతరంగుఁ డగుచు.

౭. మానత్వం బెసఁగంగ భక్తవరులెల్లం గోర్కెఁ దేజమిం
గానిం బట్టి కొలంత రేయి నవసంఖ్యామూర్తి యోగీంద్ర గో
దానార్చితమై యుదగ్రకమ భక్తశ్రేణిపాలిత
శ్రీనాథాలయ వేంకటాచలము భాసిల్లున్ బుధుల్ మ్రొక్కెడన్.

౮. అట్టి వేంకటగిరిఁ జెలువారు స్వర్ణ | ముఖరి తటమున సుముఖాంతమున జనించె
శైలపూర్ణాఖ్యుఁ డనెడి ద్విజప్రవరుఁడు | చైత్రమునఁ గల స్వాతి నక్షత్రమునను.

౯. వినుమిట్లు బుట్టి వేదము | లను శాస్త్రములను సమగ్రరతిఁ జదివియు యా
మునగురునకు శిష్యుండై | యనూనభక్తి దార్ఢ్య మెసఁగి యలరుచు నుండెన్.

౧౦. పాండ్యమండలమునఁ బరగు గోష్ఠీపురీ శుద్ధనరస్త్రీ రతశోభిత మహ
నక్షత్రంగ నద్విమానాంతర సుస్థిర సౌమ్యనారాయణస్వామి విష్ణు
చిత్త పరాంకుశ శ్రీగాత్రిమనుజుఁడయి వెలయు నప్పురి నుద్భవించి సద్వి
జుఁ డగు గోష్ఠీపూర్ణుఁ డెడలేక వేదవేదాంగముల్ చదివి శ్రీయామునముని
చంద్రు వైభవ మరసి యచటికి నేగి | యమ్మహాయోగి నతిభక్తి నాశ్రయించి
శిష్యప్రవాహస్థుఁ డగుచు దత్త్రదహస్య | ములను వడసి సదా దాస్యములను మెలఁగె.

౧౧. ఘనతయౌఁ బాండ్యదేశంబునం దగు మధురాపురంబునకు సమీపంబుగా వృషభాచ
లంబున శఠారి కులశేఖర విష్ణుచిత్త పరాంకుశ గోదానుతుండగు సుందరబాహుస్వా
మి చెలువారు, నందు వామనాంశంబున నొక్క బ్రాహ్మణునకుఁ గుంభమాస ముఖా
నక్షత్రంబున మాలాకారం డుద్భవించి వేదవేదాంగ పారంగుఁడై యామునదేశి
కునాశ్రయించి సమస్త రహస్యార్థంబు లెఱింగి యచ్చట నుండు నంత

౧౨. పాండ్యదేశమునఁ జొప్పడు మాఱనేరి యాఖ్యపురి కుంభమాసమున శుభమగు
కర్కటనామసంవత్సరమున నతాక్షేప మాఱనేరినంబి నామమున నొక్క
డుదయించి గరువైష్ణవోత్తముఁడై రంగనగరి భాసిలు యామున ప్రభావ
మరసి యేతెంచి యాగురు నాశ్రయించి యుక్సైరవిన్నిద్రుఁడై వివిధదాస్య
వరసి వర్తించి యాచార్యసన్నిధాన | మున వసించి నిదీనవక్త్రవరు జూచి
యుపటు మహోజ్వల యామునయోగి వరున | కతఁడు నత్యంత దుర్లభ మైనకరుణ.

౧౩. కుంభమండలంబున | సంజనించి ప్రౌఢభాగ్యసిద్ధదశిఖరోజనమున ఘ
మంపకుము భక్తిసారుఁడు | ఖండపహిత ... పూర్వపురి దనరున్.

౧౪. అప్పుర్యంబు పఞ్చమ సార పురంబున వెలఁగాంచు.

సీ. కానిఁ బడమరగా నొక్క క్రోసెడు మేర నిప్పటి జనుల్ మిగుల పూన
మల్లి యనుచు వచించ నెల్లవేళలఁ బలు తేఁటిగుల ప్రవ్వటి గలుగుకతన
పుష్పవల్లి యనెడి పుర మొప్పు నాభయాన మృగశీర్షమున శ్రీశబరియంశ
ముగ జతుర్థాన్వయమున వత్సరమునఁ గాంచీపూర్ణుఁ డుదయించి సేమ మరసి
యొక్క పూదోఁటఁ బెంచి యందుల్లసిల్లు | పూలదండలు గట్టి సొంపుగను వాని
ననుదినంబును వరదరాజాంతికమున | కరిగి యర్పించుచుండెఁ శ్రద్ధాన్వితముగ.

వ. మధ్యాహ్నసమయంబునకుఁ బుష్పమాలికలు హస్తిగిరీశుం డగువరదరాజున కర్పించి మరలి చని మార్గంబున నం దగుభూతపురంబున మిత్రుం డగు నానూరికేశవాచార్యు గృహంబున వారాత్రి శయనించి మఱునాఁడింటికిం జనుచు బ్రతిదినం బివ్విధంబునఁ గాంచీపూర్ణుండు పుష్పమాలికాకైంకర్యంబు సేయుచుండె నిట్లనేకసంవత్సరంబు లరుగ నొక్కనాఁడు పుష్పమాలికార్పణానంతరంబునఁ బ్రీతుండై యవ్విట్ఠల వరదరాజు కాంచీపూర్ణు నవలోకించి యిట్లనియె.

గీ. నీదుకైంకర్యమున కిందు నేను దుష్టిఁ | జెందితిని యింక యుండుము మింపొందముష్ణ
ధాత్రి నుత్తరవేది సుస్థవము నొంది | దనదు నన్నలరింపుము దాస్యగరిమ.

సీ. అనినఁ గాంచీపూర్ణుఁ డమ్మాట కంగీకరించి కాంచీనగరి నివసించి
యామునమునీంద్రు డనుపమవైభవ మరసి శ్రీదేవరాజాజ్ఞ రంగ
నాథికి జని యామునగురుచంద్రుని నాశ్రయింప [illegible] కొల్ల దగిన
భంగి సెలంగి తత్పరత నాచార్యానుమతమున [illegible]కి మరలి వచ్చి
వరద రాజాంతరంగుఁడై పరమభక్తి | సుచిత్త కైంకర్య మొనరింపుచుండె నతఁడు
దనరెఁ గమలాపతి కుమారుఁ డనెడి పేర | నఖిలజనములు దనుఁ గొనియాడుచుండ.

వ. ఇవ్విధంబున యామునదేశికేంద్రుండును శ్రీరంగపురంబున నిరవధిక ప్రభావుండై యుల్లసిల్లుట వంతయు విని చోళభూపాలుండు

గీ. తనపురోహితుండు తాను భార్యయును రంగ | పట్టణమున కేగి భక్తి మెఱక్క
యామునాచార్యుఁ జూచి యర్థించెఁ బంచసం | స్కారములను మాకొసంగు మనుచు.

క. పలుమా రిప్పటి పనిగా | దలుగక చనుఁ డనుచు యామునార్యుం డష్టం
బులు చెప్పి వారు చనఁగ | జ్వలభక్తిని వేడఁ గరుణ వర్ధిల నంతన్.

గీ. ముత్ర్యరకుఁ బంచసంస్కారములనొసర్చి | యపుడు శ్రీనాథమునిదాసుఁ డనిపురోహి
తునకు శ్రీరంగ చోళుఁ డని నృపునకు | దాస్యనామము లుంచెను దారకునకు.

వ. మఱియు శ్రీరంగనాథునకు నతఁడు దాస్యనామంబు రాజపత్నికి సుప్రసిద్ధంబుగా నొసంగి మున్ను చోళనృపాలు వలనఁ బడసిన యర్ధరాజ్యంబు శ్రీరంగనాథు

ను కైంకర్యంబునకు నప్పగించెఁ ద్రిమిశంతాది శారపర్యంతం శారాజ్యం బవ్విధం
బుతర్థ చెప్తె నని వినంబడె నంత.

క. తమతండ్రి నన్యసించుట | క్రమ మెప్పఁగ విని కుమారకోష్ఠయు మత్యు
త్తమభక్తి వెలయ రంగపు | రమున కరిగి యచట నాదరంబున నుండెన్.

చ. ఉరుతర బుద్ధి యామునమునీముఖ్య సమాశ్రితు లైనవారిలో
నిరుపమ యొక్క శిష్యు లపు డేగ్గిక గాంచిరి తద్యాగ్రహం
దలచట లెక్కకుం మిగిలి దాన్యవమ్ము తగ్గి వైరాగి లేమ తాం
తను లెదురై పరాజయమునుం బడయుంచును భక్తి నిష్టతోన్.

సీ. ఇట్లు యామునదేశికేంద్రుఁడు వైష్ణవసర్వస మభివృద్ధి వనరఁజేయు
చుండుట రామమిశ్రుండు వీక్షించి ప్రేమమున యామునుసమీపమున కరిగి
యతిరహస్యార్థము లర్థి వెలింగించి నీకయి వాంఛమని ప్రభుండు
కురుకేశుఁ డనుపుణ్యగుణమున కష్టాంగయోగ ముపదేశించె నమ్మునకడ నది
యభ్యసింపు మనిన యామునుఁ డదిమీర | లభ్యసింపమికి మహానుభావ
కారణంబు దెలుపఁగాఁదగు ననుము న | మేయగుణ రామమిశ్రుఁ డనియె.

చ. తనువుఁ దొఱంగువేళ నది దానుపదేశము గాంచు నంచు యా
మునవిభు నాగురుండు గురుపుంగవుఁడై తగునాధయోగితో
ననియెను నాకు నొక్కఁ డొకయాశ్రమసీమఁ దొఱంగె మేను గా
వునఁ దగుయోగరీతిఁ దెరువుల్ జలజేక్షణుఁ డెల్లెఱింగెడున్.

క. నాగురుఁ డగుపద్మాక్షుఁడు | యోగం బెఱుఁగనికతమున నొప్పఁగ నాకున్
యోగంబు లేకతక్కను | వేగమ నీవభ్యసింపవే గురునికడన్.

వ. అనిమఱియు నీయట్టిమహానుభావులౌకగు నిష్కర్మనిర్వాహకత్వంబునకై ప్రతిష్ఠిం
చుమని నిర్దేశించి శ్రీరామమిశ్రుండు (మణక్కాల్ నంబి) కొంతకాలంబు సుఖం
బుండి యొక్కనాఁడు తనకాచార్యుండగు శ్రీపుండరీకాక్షు (ఉయ్యక్కొండారు)
చరణకమలంబులు దలంపుచు శరీరంబు వదలి వైకుంఠంబునకుం జనియె నమ్మహాను
భావుండు మర్త్యదేహంబు ధరించియుండుట నూటయైదు సంవత్సరంబు లనిగణిం
పం బడియె నంత.

క. యామున మునీశ్వరాది శిష్యప్రశిష్యు | లగ్గురువియోగ మార్తి సేయంగ బ్రహ్మ
మేధసంస్కారమొప్పనమ్మునదగద | హించి తద్దుఃఖమాత్మ సహించిమనిరి.

వ. అధ్యాయాంతంబుగాఁ గర్తృకోలాహల బంతయోఁ గావించి రంత. యామునయో
గీంద్రుండు వైష్ణవసర్వసంబుధరాతలంబున కెల్లడలం బ్రవర్తితంబుసేయుచుండె నంత.

క. యోగాభ్యాసము సేయఁగ । వేగమహాపూర్ణ ముఖ్యశిష్యుఁడగుచు మహా
భాగుఁడు యామునదేశికుఁ । డేగెను గురుకేశుకడకు హితశ్రద్ధన్.

గీ. ఇట్లు చని పరివారంబు నెల్ల నవల । నునిచి యొంటరిగ నరిగి సద్యోగనిష్ఠ
నలరితుం డగుకురుకేశు నరసి చూచి । యాదరాద్భుతములు చెలువార నంత.

ఉ. ఈమహనీయ యోగమున నేనిటనుండుట విఘ్నకారి కా
కేమి యటంచు నెంచి కురుకేశుని (కురుకానాథప్పన్) సన్నిధిఁ గోడచాటునం
దామును డుండఁ సాధకులు డాయుట తప్పని వచ్చితంచు యో
గామలచిత్తుఁ డైనయతిఁ డయ్యెడఁ బిల్చెను పేరెలుంగునన్.

మ. కురుకానాథుని పిల్పుచే నదరి సంకోచింప కాతండు భా
సురలీలం జని యేను యామునుఁడు నంచుం ప్రొక్కి యోగీంద్ర నే
నరయం గుడ్యము చాటున న్నిలువ నెట్లాలించి కన్గొంటి ర
బ్బురమయ్యెన్ వినవర్ణ మేమి వినుపింపుం డత్తెఱం గేర్పడన్.

ఉ. అనవు డతండు తాను సిరి యయ్యయి లీలల నోలలాడుచుం
డనను జగన్నివాసుఁడు తటాలున నాబుజ మెక్కి గోడచా
టునఁ గనునన్న జూపె ననుచున్ వెలిఁ జెందుచు నట్టియోగ మె
ల్లను దయఁ దెల్పుమంచు సుకరంబున యామున మౌని వేఁడినన్.

శా. కాయం బేను దొలంగఁ జాచుతఱి యోగం బీవు గైకొమ్ము ధీ
రా యంచుం గృప స్వాపసానవిధకాలం బాకుపై వ్రాసి ర
మ్మా యన్పేశికు లోని నాటిఁకని ప్రేమంబొప్ప నయ్యాతు స
ద్గేయుం డాతఁ డొసంగ యామునుఁడు వేగం బా ననుజ్ఞాతుఁడై.

సీ. ఇట్లు యామున దేశికేంద్రుఁడు శ్రీరంగమున కేగి రంగనాధుని సమంచ
దధ్యయ నోత్సవోద్యత్పరరంగ కృతాయత దేవగాన ధ్వనిత
శఠవైరి గదిత ప్రశస్త పద్య స్ఫుటానంత శయన మహిమా తిశయము
విని తాను శిష్యులు వేగమచ్చటికేగి యద్దేవుఁగని ప్రియమమరఁ గొంత
కాల మచట నుండఁ గడుదంగ నగరదే । వారి నాకుఁడగెడి యామునార్య
శిష్యుఁ డమ్మహాత్ము దేవ లేకున్కఁగా । గృహమునఁ జెంది గురుని జాడ నరిగె.

గీ. చని యనంత శయన సత్పురి కనతి దూ । రమున తరుగ నప్పుడు రంగపురికి
మరలి యామునార్యుఁ డరుదెంచుమను ద్రోవ । నతనిఁ జూచి యిట్టులనియె నరిగి.

క. వనమున కరిగిన శ్రీరా । మునిస్వాతంత్ర్యంబు కార్యమును పొనఁగఁగఁ దా
నను కాసింతఁగఁ జెను ధర । ముని చందము నోఁచి మరలుదు మెన్నీమాటన్.

గీ. అని యతండు భక్తి నాచార్యునిట్లు | మార్పు లేక పన్ను టొగి పొగడి
నరసి నీవనంతశయను సేవించి ర | మ్మనిన నమ్మహాత్ముఁ డనియె మరల.

వ. తావక చరణ నిరీక్షణంబు దక్క తక్కిన పనులన్నియు వృథాశ్రమంబేల యనిన నమ్మాట
కచ్చటి వారందఱు విస్మయంబునం బొంది రప్పుడు, యామునార్యుం డద్దేవరి నా
యకుఁ దగు తెలుంగున నూఱడించి తత్తద్దేశంబులం దగు దివ్యదేశంబులు సేవించుచు
మధురాపురంబున వైశాఖసరసి శిష్యులం దానును స్నానంబుచేసి సత్కృత నిత్య
కృత్యుండై యుండె.

ఉ. దానిసమీప దేశమునఁ దద్దయు రాజిలు వృక్షముల్ పొదల్
మానుగఁ జాచి నిర్జనము మాన్యము నై దగు నిర్వ్యోడంబుపో
మానిత యోగధారణ సమంచితుఁడై దగియుండ లెస్సయా
నేనటు నేను యోగపథ మేమియుఁ గానఁటంచు ఖిన్నుఁడై.

క. కుఱుదేశ దత్తపుఁడిక | నరసి గని మద్దినంబె యాతండు కళే
బరము విడుచు నిసపాటను | పరమాతురుఁ డగుచు నాథపౌత్రుండంతన్.

ఉ. ఏనిపు డిట్టు లచ్చటికి చేగుట దుర్ఘటకార్య మింక నా
చేనిల యోగమీ గతి నశించెను దైవవశం బటంచుఁ దా
దీనత వెచ్చనూర్పు గతించినదాని గణింప నేల సం
మానిన ప్రేమ శిష్యులన నూఱడి యామునుఁ డంత సద్వరన్.

శా. శ్రీరంగంబున కేగి భక్తజనతా చిత్త వ్యథానాశనం
ధారీతీక్ష విపక్షతాస్పదు జగన్నాథుం రమాస్తుత్య స్వం
గారాగార శరీర విస్ఫురితు రంగస్వామి సేవించి త
త్కారుణ్యైకపాత్రుఁడై స్వమత మంతం బెంచియుండెం దమిన్.

సీ. ఇట్లు సుఖంబుండి యెల్లశిష్యులకు యామునదేశికుండు శాఠరిపుర చిత
దివ్యసహస్రగీతియు సతాత్పర్యముగా నుపదేశించు కాలమునను
పాలిభు యరెడి పద్యముల కర్థమెఱిఁగించు తఱిఁ గన్నమాని కొంతవడి మౌని
యై దీనియందుఁ గాలాంతరంబున నొక్కఘనుఁడు దుదయించు నందును దనక్పృ
పానుపుట్టునొక్కయుపుమజన్మంపియు | న్నాఁడో తెలియదనుచునను ముఁ జింత
నున్నఁ దద్విచార మూహించి శిష్యాలి | ట్లని గురుని పయిఁ బ్రియంబునిగుడ.

గీ. విష్ణుపద్మషణము షుద్ధిగొందఁగ జేయు | దున్న విహారి శఠరి ప్రోక్త పద్య
వేద్యులంనకు కారు నేటొక్కఘనుఁడు పర | మనియె దాని యామునార్యుఁ డరసి.

సీ. రామాంబుజ ప్రభువుఁ ధనాఢ్యులఁ బుట్టిన శ్రీరామునకుఁ దోడుమీయు ఘనత

జనియించె నట్టి శేషప్రముఖులు బ్రహ్మ మొదలుగాఁ గలవారు పోలెఁ గలియు
గంబున నతి ముఖంబులఁ గబళిత మగుచున్న శ్రుతిశిఖరార్థ మేర్ప
రించి ప్రాణులను రక్షించుటకై శ్రీమదా సూరిపుల కేశవార్య పుత్రుఁ
డగుచుఁ బుట్టిన శ్రీలక్ష్మణార్యునకు న। హాయులై నాడు తండ్రి కరాధిపతియు
దాశరథియును మున్నుగాఁ దగునట్టి। లుద్భవించిరి బుధ నయనోత్సవముగ.

వ. ఇట్లు రామానుజుం డుదయించి యాదవ ప్రకాశునొద్ద సమస్త శాస్త్రాధ్యయనంబు
సేయుచుండె నంత.

గీ. యామునార్యుండు రాజశత్రాంతి బాధ। నొంది యొకనాఁడు లక్ష్మణార్యునిఁ గనంగఁ
గాంచి కరుణించి యప్పని గాక మరల। రంగపురికేగి శిష్యు లుప్పొంగ నరసి.

వ. స్తోత్రరత్నంబును జతుశ్శ్లోకిని వేదప్రామాణ్యంబును శిక్షాత్రయంబును గీతార్థసంగ్ర
హంబు ననియెడి గ్రంథపంచకంబు రచియించె నివ్విధంబున నూటయిరువదియైదు
వత్సరంబులు సర్వశరీరధారి యామునయుండె యొక్కనాఁడు మాఱనేతినంబిం బిలిచి
యిట్లనియె.

క. అతఁడిన మిత్రాణ రాజరోగం। బని నను బ్రార్థించు పీవనల్పవ్యథ చే
యుట నిది సహింపుము కొమ్మని। యను డాత్రాణ మతని పీడ్వనందుఁ దనర్చెన్.

గీ. ఇట్లు మూర్ఖజీవంబు సహించి గురుని। భక్తిశేషముగా ననురక్తిఁ గొన్న
నడియుఁ డర్స్థాంగ మునందుఁ బ్రబలె। నేమిఁ జెప్పుదు సద్గురుస్వామిమహిమ.

వ. రాజకార్య విచారణస్థితి యెట్టివారి కిట్లు బాధాకరంబని తెలియుటకు దద్రుణం
బివ్విధంబున యామునాచార్యుం డంగీకరించెం బోలునంత భట్టార్యుండు వెండియు
నిట్లను. బహుకాలానుభవవిద్యుం బయినను సూక్ష్మకాలంబున నడిదీరనని మాఱ
నేరినంబి కాదేశించి తదీయ సంరక్షణంబునకు మహాపూర్ణు నియమించె నాచార్య
భక్తిశేషం బెన్నదియైన భోగ్యంబుగాఁ గొనుటకు నిది యుదాహరణంబుగాఁ బోధించునట్లె.

సీ. వైష్ణవ దర్శనావ్యాహత నిర్వాహకుఁడు లక్ష్మణార్యుఁ డిప్పుడు తనప్పు
కంచియం దతిసేకె నించి మాకుపదేశ మొనరించినట్లు మహోత్తమంబు
లైన యర్థములు నెయ్యమున నాతెంగింపు డని యానతిచ్చె రంగాధినాథు
డాజ్ఞ శ్రీరామమిశ్రాచార్య పదపద్మములు దలంపుచు శిష్యముఖ్యులెల్ల
దగు తెలుంగునఁ దత్తదుత్తమకథల। తన మొనర్పంగ ముక్తిఁ జనియె సమధి
కోత్సవం బంద యెక్కాలి యుష్పవైష్ణ। వాఖిలార్చ్యుఁడ యామునాచార్యుఁ డనఘ.

వ. ఇమ్మహానుభావుని తిరునక్షత్ర తిరునామంబులు:- ఘనమునై తుషైవర్, హదమర్తే ధ సింహం
ప్రక్; పెరియకోయిల్ దళితరూప్; కుశిశ్రాష్ట్రై అనంకరణు రామానుజార్యుడు:

క. తాపసమున మహాపూర్ణా | ర్యాదుల నయిదుగురు గురుల నరసి గనిగ్రహుం
బావరమున మంత్రాదుల | నాది తెలిసె స్వత్వభావ మొప్పంగ మఱియున్,

గీ. ప్రబలబుద్ధి భాష్యరచనం బొనర్చి వై | ష్ణవమయంబు సేసి జగతి నెల్ల
సకల ధర్మశాస్త్ర సంప్రదాయము లాఖి | మాని శాస్త్రజాలము సక్తిఁ జెప్పెన్.

వ. ఇట్లు భూరి శ్రీశైలపూర్ణార్య కుమారుం డగు కురుకేశ నామకుఁ బుత్రస్వీకారంబు సేసి యుభయవేదాంతార్థంబు లుపదేశించి సహస్రగీతి వ్యాఖ్యానంబు సేయుట కాజ్ఞాపించె నమ్మహానుభావుల వలన విష్ణుచిత్తుం డను వైష్ణవుం డుభయవేదాంతంబులుం బడసె మఱియు యతీంద్రప్రసాదంబున నిశ్చలతోభయవేదాంతుం డగు గోవిందుం డయ్యర్థంబులఁ గరుణావిశేషంబున నాకర్ణించె నివియన్నియుం బ్రయత్నంబున నీకు నేనుపదేశించితి. నిష్టర్ష వార్థంబు ప్రబలం జేయుమా శ్రీరంగపురంబున సుఖం బుండుమని భట్టార్యుండు వెండియు నమ్మహ్యతికిట్లనియె.

సీ. యతిపతి యాజ్ఞ సహస్రషట్క గ్రంథసంఖ్య శ్రీకురుకేశ సత్తముండు
తెలియ సహస్రగీతికి వ్యాఖ్య చేసెఁ దద్వ్యాఖ్య వైరి బృహత్కీర్తిఁ దగు పిదప నువఁ
గరము తొమ్మిదివేల గ్రంథసంఖ్యను సకలోపకారకముగ నొక వ్యాఖ్య
జేయ మీ విష్ణుచిత్తుని చేత రామానుజ గురుకేశులును నేను గరిమ మెప్పఁ
జేయుదుము యతినాయక దివ్యసూరి | పూర్వగురు సచ్చరిత్రము ముఖ్యవృత్తి
నీవు కోరిన తెఱఁగున నీకుఁ జెప్ప | బడియె నిష్కల గురుభక్తి పరుఁడ వగుట.

ఉ. నీకిపు డాదరం బొనర నే నెఱిఁగించిన యర్థమంత యుం
జేకొని చెన్నుగాఁ బఠన సేయు గురూత్తమ పంక్తి భక్తిఁ బ్ర
లోకమునం బ్రసిద్ధిఁ దనరుం గురుభక్తి వెలుంగ నున్న మో
క్షైకసుఖానుభూతిగన రెవ్వరు సిక్కము నమ్ము మింతయున్.

చ. ఇది పఠియింప దీన నుదయించు విరాగత నిర్భరత్వమున్
మదను గర్వంబహంకృతియు మాను నిరంతర మెల్లవేళ లో
నొదవు గురూత్తమాంఘ్రియుగ లోన్నత భక్తియు విష్ణుభక్తి సం
మదకర దాస్యవృత్తులు క్రమంబున వర్ధిలు చెట్టివారికిన్.

గీ. శ్రీధరుండు మొదలు చేసి నాథముని యాము | నుండు నతఁడు దగి గనుంగొనంగ
నాత్మగురుని దాక నమరెడి గురుపరం | పర దలఁచుఁ బరమపదము గలుగు.

క. దీని దెలుపంగని వారల | కే నిపుణతనైన ముక్తి యెట్లొడగూడున్
దీని దెలిసిన నెవ్వరి | కైనఁ గరస్థము ముక్తి యతిసులభముగాన్.

వ. అని యిబ్భంగంబున సంతసము మాధవదాసున కెఱింగించిన నతండు వెండియు స్వా

మీ యీ తంత్రపుఁ బ్రతిమచెంత ననతిపర్యంక తలమున్న శారపటించియుండ నేమి
పోకుదన నిట్లనిరి.

*క. కరి మకరికఁ జిక్కి మును న । గ్నుఁడయి నారాయణాయ నాథుడటంచున్
మొఱలిడఁ బఱతెంచి ప్రోచెం । బోరిఁ బలికింపనిట్టి యిప్రతిమ కదే.

*ఉ. పేరును జూచి వచ్చితిఁ బిమ్మట నే గానను బ్రొద్దుగ్రుంకుచో
నారయవంబునం దెరువులాడక నా యపున నున్న పల్లెకుం
జోర మటంచు నేగనటు బోయ ధనంబు కలిత శ్రీ వస్త్రసం
భారము లన్ని యొండెడకు సయ్యనఁ జేర్చి బహూకరింపుచున్.

*వ. స్వగృహంబు బాగుసేసి యొసంగినం భట్టార్యుం డందు వసించి తనమనంబున.

*చ. మను నితఁ డాదరించుటలు మాని భవంబును జూచి కాదు; ని
క్కము ధనవాంఛితంబునను గాదు; యశంబును గూర్చి కాదు; మే
దను మున మందిరంబు శరణం బనువారి నుపేక్ష సేయఁ గూ
డమి మది నెంచి గాని; ప్రకటంబిది యంచును లోఁదలంపుచున్.

*వ. మర్త్యమాత్రుని కిట్టి యభిమాన ముండిన నంశిత విషయుఁడై స్వామి కెట్టి యాభిమా
నము సేయును రీల గలుగనని చింతించి యావ్యాధునిం దాఁ బిలిచి యప్పటి
వింతలేమన నతండిట్లనియె.

*క. వేఁటకుఁ జని వనమున నొక । తోటం దమిఁ గోతిపిల్లఁ జూచి బలిమి నే
నాట్టఁ గొని చనుచున్నం । జేటుంగని దానితల్లి చెచ్చెర ద్రోవన్.

*గీ. కలసి కనులనీరు గారంగ నేడ్చుచు । నెదుట వచ్చి మ్రొక్కి నేను దాని
పిల్ల విడలివచ్చి తల్లిని నింటికం । పితిఁ డట పలుక భట్టనాధుతోడ.

*వ. అతని కనికరంబునకు సంతసించి యస్మత్స్వామి నుద్దేశించి వాల్మీకి "మా మేకం శరణం
వ్రజ" యని యాశ్రీకృష్ణుఁ డుపదేశించెనే? పగతుఁడైన శరణాగతిం జొచ్చెనేని
తనప్రాణంబు గోలుపోయియు వానిం గాచవలెనని యీవనచరుని కేవలము ఉపదేశించెనే?
కావున దేశకాలాదినియమంబులేక సవ్యవధానంబుగాఁ బ్రపదనం బెట్టివారికైన
ఫలించు నని యానతిచ్చె.

*సీ. చోళభూపతి వీరసుందర బ్రహ్మరాయుఁడు రంగనాధర మాధిపతికిఁ
బ్రాకార మొక్కటి రచియించుచున్నఁ దిల్లశిల్లనూరి యాలయము సరుదు
వడ్డముగాఁ దోఁచ నదిపడఁ గొట్టించి కట్టింపఁ దలఁప సాకలుని వార్త
భట్టు విని వచ్చి పరకాలముని తొల్లి భక్త్యాంఘ్రిరేణుల ధరమునద్ద
సైనఁ గునిఁ జెట్టికట్టించె నట్టి గిత్త । నలువు మార్యుల మంగళాశాసనంబు

హరికిఁ గాపగు నీలాద్రి దరిని వసతి | మించి యతివరుఁ డొక్క నతిక్రమించి యతఁడు.

క. పనిఁ బిళ్ళపిళ్లె యాశ్వా | సనమున భాగవతోత్తముని గృహంబు వెలికిఁ గ
ర్వుని శిష్యయాతనుండవు | చనుఁడని భట్టార్యుకడ కనుచులు సంపన్.

చ. పరువడి శ్రీపరాశరముఁ బొనిగరం బిముడొట్టియూరునా
పురముకు నంత నిచ్చటను భూపతి చెచ్చిన భట్టుశిష్యులం
దలఁ గడు సంతసించి గురుతల్లికిఁ దెల్పిన దుఃఖితాత్మయై
కర మెలుఁగెత్తి యేడ్చి విపినావలి విస్మయ మందనందఱున్.

సీ. పార్థ పడు వేళ నయురొయ్యి మాతాత్రియోల | నను నుయాశ్వాను సంబంధ మయ్యెపేఁడు
భట్టగురుకడ నపచారపడియుండు నను | తాపమైనఁ జెందక యుమగూపమొందె.

ఐ. కావున శరణాగతుం డయిన గారవంబు గదా యని దురపిల్లితి ననిరి.

గీ. శ్రీపరాశరగురు శిష్యుఁ డొంకఁ దిరువా | రాధన క్రమంబు రహిని గొలుపు
మనుచు వేడ నుడయవరులు నిత్యమౌసంగ | నట్లు సలుపు యామ మనుదినంబు.

వ. అంతం గొన్ని దినంబుల కాతండు మరల జనుదెంచి.

సీ. స్నానం బొనర్చి వస్త్రయుగంబు ధరియించి ద్వాదశ పుండ్రముల్ దాల్చి పూర్వ
దేశపంక్తి చింతించుచుఁ దిరుమణిస్నానంబులు చేసి తదనుకూల
కాల్యకృత్య మొనర్చి కడు పెరుమాళ్ళకు నారగింపొనరించి యాప్రసాద
మాత్యలతో నమ్మహాత్ముఁడు సాపడి భగవద్గుణాను భవంబు సలుప
గాంచి యుడివోని కోశము గాఁగ నావ | లిచ్చి యతిలఘుగతిఁ జేసిరిటువిూర
జేల నవ వేదశాస్త్రముల్ శీల వెదకి | యింతకుం దక్కు విధి నీకు నొందుఁగాన.

గీ. కాన నీకిటు చెప్పితిఁ గపట ముడిగి | యురసి చూచిన మాకిది యొప్పు సలుప
నత్తఁ గనఁబడ దనుచు నానతి యొందు | బలుక నాతివ్యవసుఁడంత మనమునందు.

సీ. జ్ఞానానుగుణముగా ఛాత్రుల కుపదేశ మాచార్య లొనరింతు రందుకతనఁ
గొంచెగిత్తపు గుదిగొయ్య కట్టినమాడ్కి ప్రస్గంథ రోమాంచితగాత్రుఁడైన
యాతనికి సర్వేంద్రియము లచ్యుతార్చక నగుచట్టి లాక్రమమూర్తుఁ డొనఁగ
భగవదేకాంతి యాభట్టార్యుఁ డమ్మద్విశోత్తమ సార్థమై యుండతకర్మ
మాచరించెను గాకున్న సతనికేల | కర్మములతోలి యాశుభాకారచితు
నమ్మహాత్ముఁడు దలచెద నాత్మవనుచు | నంతసంబంధ యోగ నానావ్రతంబు.

మ. పల్లకిలోన నెక్కి దమి భట్టగురుం డరుగంగ వేగ న
ల్లల్లన వెన్కవైపునను నాగుచు మాధవదాసుఁ డంత సా
ష్టాంగదండ మొనర్చునఁ బట్టిన సద్విగ్రహింపఁ భట్ట రం

పల్లకినుండి నేలకు సుఖాలున దూఁకియుఁ గౌఁగలింపుచుర్.

*మ. యతివేషంబున కిట్టిసాహసము లేలా బల్ విరుద్ధం బవే
యతివేషం బనుకూల మంచు నిటులే నర్థించితిం గాని యేం
ధరత నుష్మత్పద దాస్యసిద్ధికి గృహస్థత్వంబె యంటోఁడితిఁ
యతివేషం బిఁక నేటికంచును త్రిదండం బుద్ధతిఁ విర్వబోఁ.

*వ. వారించి యతినిం దనవెంటం గొనిచనిరి.

*సీ. పరమ పావనమైన భట్టార్య శ్రీపాదతీర్థ మాతనికేమి తెలియకుండఁ
దిగ్గ యాండాళమ్మ తచ్ఛిష్య వనిచేఁ జేర్పించి నిత్యము స్వీకరించు
నాకృత్య మిఁక వైష్ణవాగ్రణి తెలిసి యోయమ్మ నీకేమిది యక్రమమనిన
నన్యులకడ నున్నవారి తీరనైనట్లు గానియుంటఁ గలుగు శ్రీధరుఁడు తనకుఁ
దగ్గయోగ్యుఁడు గాకున్న నన్యవోధ । ఘనులు సుతశిష్యులను దీర్ఘకరుఁడు గారె
యనుచు నొడివె నాండాళమ్మయాతనికపుడు । విన్నయనిపదతీర్థంబువిడువఁడా ము.

*వ. శ్రీరంగనాథుండు [illegible] రక్షకుండు గావనియు నమ్మహాత్ముడు [illegible]
భోజనం బిడకుండె ననియు [illegible] పాదుదేవళంబున నిందుముసుంగు పెట్టిప
దుండి పూర్వదినంబు [illegible] రంగనాయకుండునారుండు తెలియకుండ
జే యారగించిన [illegible] జెప్పి యిచ్చుచుండ భట్టార్యుం [illegible]
[illegible] గొన్నదినంబుల కాబత్తుండు పరమపదించె ననుచు
శిష్యులు పలుక చిఱునవ్వు నవ్వుటిల "రంగానైత్తి మోత నేటికిదిరానో" యనశిష్య
లవరు పొలంగండిన వారలకంతయు నెరింగించె.

*సీ. రంగనాథుండు నొకవాసరంబునందు । మండపంబునఁ బరివార పరివృతుఁడయి
నిండుకొలువుండ నగ్గోష్ఠి నుండి భట్ట । గురుఁడు దగియుండ శిష్యులు త్వరితపడుచు.

*వ. సంధ్యావందనకాలం బతిక్రమించుచుండె నని విన్నవింప, నమ్మహాత్ముండు.

శ్లో॥ మత్కైంకర్యపరాణాం పుంసాం యదికర్మవిలుప్యతి
తత్కర్మ తే ప్రకుర్వంతి త్రింశత్కోట్యో మహర్షయః

అనియెడు భగవన్ముఖోదిత వచనంబు చేఁ దదీయ కైంకర్య నిరతులగువారికి సం
ధ్యా వందనాది కర్మ వైకల్యదోషంబు సంభవింపదని రూఢంబుజేసె.

ఉ. నెమ్మది భట్టదేశికు ననేకులు ప్రస్తుతిసేయ విష్ణులో
కమ్మున కేగఁదల్చిన ముఖండముగా వెలయింపుమంచు నమ్మిం
దమ్మిదివేల్పునా గణన ధోఁప శతారిసహస్రశక్తికిం
గ్రమ్మఱ [illegible] నేనీబుధ గణ్యుఁడు మాధవదాస్యుఁ డెంకయుర్.

వ. ఇట్లు వ్యాఖ్యాన మతంబు సేసి తల్లేఖనంబునకు లేఖకు నరయుచుండ నిచుళాపురంబునకు
వంబూరివరదుం డరుదెంచి యీయన లేఖకుండ ననివిన్నవించుటయు నచ్చార్యుండప
డివి వ్రాయుంగూడదనియు నార్ద్రభూజదంబులం వైష్ణవత్వ సంపూర్తి గావనియు నత
నిం బంచసంస్కార సమన్వితుం జేసి యర్థపంచకాకారత్రయాంతి మోపాయాదిహి
తంబు లుపదేశించి గ్రంథం బంతయు నతని కుపదేశించి యచ్చ్రంబులకట్టె యతని
చేతికిచ్చి విరళాక్షరంబుగా రయమ్మున వేఱొంకు సంపుటంబుపై వ్రాసి తెమ్మని
యానతిచ్చిన

సీ. ఆచార్యునకు మ్రొక్కి యానందమున వరదాచార్యుండప్పత్రము లావరమున
గొని నిచుళాపురంబున కేగుచును మార్గ మధ్యదేశమున నసాధ్యరీతి
కావేరియుప్పొంగి కట్టుబవహింప నోడలు లేమియూని దాటంగడంగి
కట్టశిరంబుపై గట్టిగా నునిచి చేతులనీదు తఱి జలంబుల ప్రవాహ
గతిని దామున్గి నీటనక్కట్టు జాఱిపోవు టెఱు | గక చావువచ్చిను మెఱుము
నెట్టకేలకు దరిజేరి కట్టలేమి | నెఱిగి దానికుపాయ మూహించు నపుడు.

వ. వాల్మీకిమహామునికి శ్రీరామాయణంబు బోలె దద్వ్యాఖ్యానంబు కరతామలకంబు
గా వరదాచార్యునకు శఠారిప్రసాదంబున బ్రస్ఫురితం బగుటయు.

క. వనమునం బూర్వోత్తరవా | క్యవిరోధము లేకయుండ నత్తెరగున వ్యా
ఖ్య విరళ లలితాక్షరముగ | నవిలంబం బొప్ప వ్రాసియవ్వర దుండున్.

గీ. దానిం దెచ్చి ధయను దడసెంగా గుమన క | ర్పింపం గోశమేర్పరించి చూచి
యుంటం గొంత యుక్తులెక్కుడి వనుచు వే | దాంతి యమునగవరదుం డనియెనిట్లు.

క. మీరిచ్చిన యాకులు కా | వేరినదుమం బడిరా మున్న విన్న గురుతు చే
సిరీతి వ్రాసితిని నను | గెరక యీతప్పు సైచి కృప మనుపందగున్.

చ. అనివరదుండు చెప్పిన శఠారియిరిండయి ప్రీతి యుప్పొ డిం
పెనయగ దామమున్న రచియించిన దివ్యసహస్రగీతి కా
ఖ్యానముగ వ్యాఖ్య సేసెనని యాతని నాస్తుతి యొనర్చి త్రి
తిని ద్రవిడాగమంబు లుపదేశమొనర్చె గురుండు నెయ్యమై.

గీ. మఱియుం గలి వైరిదాసనామంబు పెట్టి | యతడెనంచి కృప యొక్కెయు ప్రేర నవనిలో ప్ర
సిద్ధిగా సకలార్థ విశేష వేది | యగుచు వైష్ణవ దర్శన మరసి ప్రోచె.

క. రంగపురి మున్న యతిపతి | భంగిని నాచార్య పాదభక్తి జెరంగియు
ప్పొంగం గలివైరిదాసుండ | ప్పంగుర విద్యులకు శిష్యవరులు గొలువంగన్.

సీ. శ్రీశాస్త్ర్యముఖ్య నిత్యముహాగ్రంథములు ద్రావిడాగమంబులు మహాత్మ

అగు శిష్యులకు వినయంబునఁ జెప్పుచునున్న యానంబిళ్ళైయొద్ద పెద్ద
లగుచుఁ గృష్ణార్యుండు నటనుత్తరవువీధి కృష్ణపాదుఁడు వెలింగిరి యనేక
శిష్యులు గుంపయిచేరి వెన్వెంట రాఁజనుకలివైరి దాసుని విభవము
గాంచి యోర్వలేక కనలు కూరేశపౌ। త్రుఁడగు మధ్యవీధి దనరు భట్టు
డొక్కఁడాను నృపతి యొద్దకుఁ దాను నం। బిళ్ళ శిష్యుఁగూడి వేడ్కనరిగె.

వ. ఇట్లరిగి యభూపతికి శ్రీరామాయణార్థంబు చెప్పుచుఁ బక్షియగు జటాయువునకె
లైఱుంగున శ్రీరామదేవుండు మోక్షంబొసంగె ననిభూపతుచేఁ గృతకుశలప్రశ్నుం
డై నదుత్తరం బీజాలక మున్నాదనతోవచ్చిన కలివైరిదాస శిష్యుండైన జియ్యారా
ఖ్యుంగని నంబిళ్ళగోష్ఠియందు దీనికుత్తరం జెప్పఁడయిన వినంబడెనేయని రహస్యం
బుగానడుగ నమ్మహానుభావుండిట్లనియె.

గీ. సత్యమున లోకమునదాన నరణిచీన। జనుల శుశ్రూష గురువుల ధనువుచేత
శత్రువుల గెల్చెనని చెప్ప నంతసిల్లి। భట్టుఁ డావృపుఁగని యిట్లు బలికెఁదెలియ.

క. సత్యము జటాయువును దన। సత్యంబున మోక్షమునొసంగెను రాముం
డత్యంత కరుణ నావృపు। సత్యమును సత్యమనివృపుఁడు సంతుష్టుండై.

గీ. లెక్కలేని ధనము గ్రక్కున నొసఁగిన। దానిగొంచు సీర్ష్య దలఁగి భట్టు
నాముఁ డరుగుదెంచి నంబిళ్ళకును నమ। ర్పించి మ్రొక్కెఁ దత్తరించి యతఁడు.

ఉ. వేరము దక్కి భట్టును సవిస్తర మత్తెఱఁ గేర్పరించి నే
పోవుచునుంటి నీవిభవముం గనియోర్వక యింతదాఁక నా
నేరములెల్ల సహించి గరుణింపుము నావుడుఁ గూరనాథ పౌ
త్రా రహిఁ నిట్లునన్నుఁ గనరా కకృతార్థుడనైతి నేఁటికిన్.

క. నీకిపుడు కొఱఁత లేదు ద। యాకర యనివేమఱుగొని యాడుచుఁ బృథుస
త్త్వాకృతి నంబిళ్ళ యతని। జేకొని కరుణించిప్రోచె శిష్యుని గాఁగన్.

వ. శ్రీపరాశరభట్టు కుమారుండగు మధ్యవీధిభట్టు నట్లుశిష్యుంగా నంగీకరించి యతని
కి ద్రావిడవేదరహస్యార్థంబులు సవిశేషంబుగా నుపదేశించిన.

సీ. అమ్మహాత్ముఁడు వానిసారసి భారతగ్రంథ సంఖ్యను శఠారాతిగదిత
దివ్యప్రబంధమునకు వ్యాఖ్యరచియించి గురుడగు నంబిళ్ళ గోష్ఠి కరిగి
గాన్పింప వీక్షించి గడునిదివిస్తార మగుట వ్రాయఁగ జాల రవనిజనులు
పఠియింప నిట్లు జొప్పదు గురునానతి గొనక యిట్లొనరింపఁ జనదటంచు
బుడమి నంబిళ్ళ దానివైపుడది విడిచి। గాంచి యష్టాక్షరీ దీక్షయుం మఱియును
దత్త్వవివరణ మగ్గురూత్తము ననుజ్ఞ। రచనచేసి యతండు మెల్లంగ నచట.

క. మునుభూతనగరి యతిరా | ట్టుని యర్చావిగ్రహము గడుం బ్రీతిం బ్రతి
ష్ఠ గావించిన దాశరథిస్వ | తనకు సుతుఁడు దనరు పెంపుతో రంగపురిన్.

వ. ఇట్టి రామానుజదాసు (కందాడైయాండాన్) కుమారుండును వారిజాక్షీరాఖ్యుం
డు (కందాడైతోళప్పర్) అగు నమ్మహానుభావుండు.

గీ. ప్రబలు కలివైరిదాసు వైభవము జూడ | నోపక యాతఁడు కలహము నోటిపించి
జనులు గనుఁగొన పరిభవించిన నతండు | నిర్వికారత నొందిన నేరకుండె.

వ. మఱియట్టి యపచారంబు శమించి రక్షింపుమని ప్రార్థించుటయును కారణాంతరంబున
తన మున్ను దనభార్యచేఁ గలివైరిదాసావమానం బాత్మనాశకం బని దెలుపఁబడి ప
శ్చాత్తాపంబు నొందియుండుట నప్పుడు తత్సాత్త్వికత్వమునకు సంతుష్టుండై యక్క
లివైరిదాసునకు (నంబిళ్ళై) లోకాచార్యుం డను నామంబు జగత్ప్రసిద్ధంబుగా నొ
సంగించి యాందోళికారూఢుంగావించి సమస్తవైభవంబులఁ బురవీథుల నేగించెను.

సీ. కలివైరిదాసుఁ డశ్యలఘుగుణాఢ్యుఁ డాండాళ్వ్యాఖ్యాయము రంగనాయకి యును
నిస్తుల భార్యలనేకశాస్త్ర విశారదుండు శ్రీరామానుజుం డనియెడి
కొమరుండు వాధూలగోత్ర దాశరథిపౌత్రుఁ డగు వారణగిరీశుండు గూర
పతిపౌత్రుఁ డగు భట్టవర్యుండును కృష్ణపాదుండు కృష్ణార్యుఁడు (పెరియవాచ్చాన్ పిళ్ళై)
శిష్యవర్యులు గొలువ విశిష్టగోష్ఠి | నమరె శ్రీరంగపురిదర్శనము ప్రవృద్ధి నొంపలగు
గావఁగఁ జేయుచు నంబిళ్ళైగోష్ఠి రంగ | నాథుగోష్ఠి సమంబని నరులు పొగడ.

వ. మఱియు నక్కలిజిద్దాసుండు సహస్రగీతికి నిరువదినాలుగువేల గ్రంథసంఖ్యను వ్యా
ఖ్యానంబు సేసె. వరదాత్సౌమ్యజామాతృయోగీంద్రుం (అళకియమణవాళప్పెరుమా
ళ్) డాచార్యశాసనంబున ద్వాదశసహస్ర గ్రంథసంఖ్యచే సహస్రగీతికి నొకటీక
చేసె. ముత్తరపురీశింపగు కృష్ణపాదుండు (వడక్కుత్తిరువీధి పిళ్ళై) దేశికాజ్ఞాపూర్వ
కంబుగా ముప్పదియాఱువేల గ్రంథసంఖ్య జొప్పడ సహస్రగీతికి వ్యాఖ్యానంబు సే
సె. నివ్విధంబున గురుకేశుండును, వేదాంతియు, వరదాత్సౌమ్యజామాతృయోగీంద్రుం
డును, కలివైరిదాసుండును, కృష్ణపాదుండు ననియెడి యైదుగురు సహస్రగీతికి వ్యా
ఖ్యానప్రవర్తకు లగుటయు.

ఉ. శ్రీలలి కృష్ణపాదుఁ డొనరించిన టీకజగంబులందు వి
ఖ్యాతము జేయుచుండు మఱి పరమాదరుఁడై కలివైరిదానిచేఁ
జేకొను మాధవుం డనెడి శిష్యున కిచ్చిన దాని నెయ్యుఁడై
యాతఁడు పద్మనాభుఁ డను శుభలసదాహ్వయపుత్రున కిచ్చె నర్మిలిన్.

వ. అతండు నక్కగ్రామాధికారియు రామానుజదాసాఖ్యుండు (వాలూర్ పిళ్ళై) న

గు శిష్యున కభ్యాసంబుం బొసంగె నప్పుణ్యాత్ముండు చతుర్గ్రామ నివాసియు దేవ
రాజాఖ్యుండు (నాలూరాచ్చాంబిళ్లె) నగు తన కొడుకునకుఁ గ్రమపూర్వకంబుగా
నొసఁగె నమ్మహాత్మునివలన శ్రీశైలనాథుండు (తిరువాయిమొళిపిళ్లె) పడసె నతని
వలన శేషాంశసంభవుండగు సౌమ్యజామాతృ మునీంద్రుండు గైకొనియె నంత.

మ. జగతిం నిర్మల కీర్తి చంద్రికల నించన్ సౌమ్యజామాతృయో
గివరుం డుత్తము డష్టదిగ్గజములం గీర్తించి యభ్యాస్యమిం
పుగ దాఁ జెప్పి గురూత్తముం డనుచుఁ దన్ భూషింపఁ బ్రాజ్ఞుల్ సుఖం
బుగ శ్రీరంగపురంబునం దనరె నెప్డున్ శిష్యకోటుల్ దగన్.

ఇది భగవద్విషయ ప్రవర్తకాచార్య సంప్రదాయంబు మఱియును.

సీ. ఈవిధంబున వర్తిల్లు రామానుజ సిద్ధాంతుఁ డధిక విశిష్టచరితుఁ
డైన శ్రీకృష్ణపాదాఖ్యన కిద్ధయతనయు లందు తులాశ్రవణ భవుఁడగు
జ్యేష్ఠున కకలిజి దాసుఁ డొసఁగెఁ బంచసంస్కారము లావర్చి సత్కృపాప్తి
లోకార్య (పిళ్ళలోకాచార్యులు) డనెడి పేరును బెట్టె నిత్యానుసంధానగాథలనరవిఁ జెప్ప
నతిసి కృష్ణపాదుఁ డాచార్యనాజ్ఞ వే | దాంతయుగము ఘనము లగు ప్రబంధ
వరము లర్థనూత్న యతునకు నుపదేశ | మాచరించెఁ బ్రస్ఫుటార్థ మొప్ప.

వ. శ్రీకృష్ణపాదసుతు ధనుర్మాస ధనిష్ఠా నక్షత్రంబునం బుట్టిన యభిరామ వరాధీశ
నామధేయుండును (అళగియ మణవాళ ప్పెరుమాళ్ నైనారాచార్యర్) శ్రీవ
త్సాన్వయ శేఖరుండును నగు రెండవ కుమారుండు కలిజిద్దాసప్రసాదంబునఁ బంచ
సంస్కారంబులును నిత్యానుసంధాన ప్రబంధంబులునుం బడసి తద్వ్యాఖ్యానంబును
సమస్త ప్రబంధంబులును తండ్రివలనఁ గైకొని సూత్రప్రకాశికయు భాష్యంబును తన
యగ్రజుం డగు లోకార్యువలన నేర్చి యిట్లాచార్యువలనను తండ్రివలనను తనయన్న
వలనను సమధిగతాఖిల విద్యావిశేషుండై పూర్ణచంద్రుండునుం బోలెఁ దేజరిల్లుచు
నాచార్య హృదయం బను గ్రంథంబు చేసె ద్రావిడామ్నాయ పారగుండగు లోకా
ర్యుండును సమస్తలోకోప కారకంబుగా సర్వవేదాంత సారంబు లయిన తత్త్వత్ర
య రహస్యత్రయ మూర్ధపంచకంబులును, శ్రీవచనభూషణము, ముముక్షుప్పడి, ప
రంపపడి, నిగమనపడి త్యాదులును, ప్రమేయశేఖరము, తత్త్వశేఖరము, అర్చిరాది
యాదిగాగల యనేక రహస్యంబులు ద్రావిడభాష చే నానతిచ్చె మఱియును.

సీ. వసుధ నొంబదియైదు వత్సరంబులను వేదాంతి ముక్తిని జెందె నరయఁ దొంబ
దియు నాలుగే ళ్లతిదివ్య ప్రభావుఁడై కలివైరి దాసుఁడు మెలఁగి పరమ
పదమున కేగెఁ దొంబదియేడు హాయనములు ధరజీవించి పుణ్యుఁడైన

కృష్ణపాదుండు ముక్తిఁ జెందె నదనంతరంబ తత్పుత్రుఁడు ప్రథితయశుఁడు
ఘనుఁడు లోకార్యు డఖిలలోకముల యతివ । రేణ్యసిద్ధాంత మర్థి వర్ధిల్ల జేయు
చుండె శ్రీరంగనగరి దన్నేరులు వంప । నలవిగాక పిళ్లాయి తు రైచనంగ.

వ. మఱియు యతీంద్రునకు మహానసికుండును ఘటాంబుకులజాగ్రణియు నాత్రేయస గోత్రుండు నగు ప్రణతార్తిహరాచార్యునకు రామానుజాండను పుత్రుండు పుట్టె నతనివలన బద్మనాభుఁ డవతరించె నతనికి రామానుజుండు జన్మించె మున్ను యతీంద్రుండు పుత్ర స్వీకారంబు చేసిన కురుకేశువలన విష్ణుచిత్తుండు శ్రీభాష్యంబు వడసె నప్పెరుమాళ్ళ వలన వరదవిష్ణ్వార్యుం డుగ్రహించి ఘటాంబుపద్మనాభపుత్రుం డగు రామానుజాచార్యున కుపదేశించె నతనివలన నావేదాంతార్యుం డఖిలశాస్త్రంబులును శారీరకమహాభాష్యంబును బడసె నిది శ్రీభాష్యప్రవర్తకాచార్యసంప్రదాయంబు.

సీ. వరగ వేదవ్యాసభట్టు పుత్రుఁడు వాగ్విజయుండు క్షమాషోడశస్తవంబు
రచియించె దత్కుమారకుఁడు శ్రీవరదవిష్ణ్వార్యుచే శ్రీభాష్య మధికరించు
నవసరంబున గురుం జేరి యుపన్యాస మొనరించి నట్టి శ్రీసూక్తు లన్ని
వినివాని నెల్లను వేఱేగ వ్యాఖ్యగా నమరిచె ముప్పదియాఱువేల
గ్రంథసంఖ్య నట్టుగని శ్రుతిపైన య । ద్దమ ప్రకాశ మొనరుప నుహి నమరె
నట శ్రుతప్రకాశికాభిఖ్య దానికి । బండితాళి పొగడుచుండ నెపుడు.

వ. మఱియు వాగ్విజయభట్టుపుత్రుం డనుతత్సుదర్శన భట్టార్యుండు దారచించిన శ్రుతప్రకాశిక ప్రకాశింపం జేయుటకు వేదాంతిదేశికున కాజ్ఞాపించె నది మొదలుగాన వ్వార్యున్నకు శ్రుతప్రకాశిభట్ట రను నామంబు పొసంగె నక్కాలంబున శ్రుతప్రకాశికభట్టుండును, వేదాంతార్యుండును, లోకార్యుండును, శేషాంశసంభవుండును, మణవాళమహాముని సమాఖ్యుండు నగు సౌమ్యజామాతృ యోగీంద్రుండును దర్శనప్రవర్తకులై యుండిరి మఱియును.

క. శ్రీకృష్ణపాదసుతుఁ డగు । లోకార్యుడు గురుముగా యలోలుపవృత్తిం
జేకొని తగు శోకసన్విజా । స్త్రీకి బుకుళ జూకడు గలడక్షేమసుతుఁడై.

క. గురుఁడు వికుంఠధామమునకుం జనఁ టారని యవ్వధూటి ము
త్తికిఁ దనమాతృసద్మగిరి గేహముఁ గొడు వృద్ధిఁ బొంది బా
లకు బోగి కూరవంశతిలకాము డనఁదగు దాశు హేతుకూ
వ్యకరుణ ద్రావిడాగమము లన్నిటి నేరిచి సుప్రసిద్ధుడై.

వ. శ్రీశైలనాథుం డను పేరం దనరు నమ్మహామహుండు సహస్రగీతి వ్యాఖ్యానంబు చదువుటకు లోకాచార్యశిష్యుం డగు తిరుక్కూరకులోత్తమదాసు నాదేశంబున కృష్ణ

కుటీరపు రస్థుం డగు కృష్ణయోగీంద్రు సన్నిధికిఁ జని యప్పణ్ణ్యపలవ ద్రావిడతాత్ప
ర్యంబు విని వాక్యార్థం బెఱింగింపు మని యాచించిన కృష్ణయోగీంద్రుఁ డిట్లనియె.

క. వినుము గ్రంథసరస్తీరమున దనర్చు | నొక్కయతి యమ్మహాత్మునియుక్త శబ్ద
ములకు నర్థము వినుమని బుజ్జగించి | యనుప శ్రీశైలనాథుఁడు నచటి కరిగె.

వ. అంతకుమున్న యట నయ్యతి మృగుండగుట విని దుఃఖించు నతనికి సత్పుత్రుం డను
నామంబు పెట్టి చతుర్గ్రామాధిపతి యగు దేవరాజు యాదవాచల వాసులగు దేవరా
జాదిమహానుభావులచేఁ బ్రార్థితుండై యాదవాచలంబునకు వేంచేసి యతిరాజా
ర్చావిగ్రహ సన్నిధియందుఁ గృష్ణపాదవిరచితం బగుసహస్రగీతివ్యాఖ్యానంబు శ్రీ
శైలేశునకును దేవరాజాదులకును కృపావిశేషంబున వాక్యార్థంబు జొప్పడ నుపదే
శించిన వారలచే ననుజ్ఞాతుండై యచ్చట గదలి శ్రీశైలేశుండు.

ఆ. మునుకాపగిరికిఁ జని యొక | సరసిఁ గనరుకారితనయు సద్విగ్రహ మా
దరమునఁ గని ప్రతిష్ఠకిఁ దీ | సిరిహఁ బ్రతిష్ఠించె సుప్రసిద్ధి వెలయఁగన్.

వ. పూర్వప్రకారంబుగా నవ్విగ్రహంబు ప్రతిష్ఠించి యనంతశయనంబునకుం జని య
చ్చట రామయోగివలన నఖిలరహస్యార్థంబు లధిగమించి తత్సంబంధబలంబునను
దగ్రయు వియుక్తుండై పసనంబు వలన లోహంబునుంబోలె శోభిల్లి వైష్ణవవర్యకంబ
వ్యాహతంబు గావృద్ధిఁ బొందింపు మా శ్రీశైలేశుం డచ్చటగాలవశంబునఁ బరమపదంబు
నకరిగిన తద్రామయోగీంద్రుకు సంస్కారంబునకు నున్న మహాపూర్ణుండు మాఱనేఱినం
బికర్మంబునకుం బోలె ఫలకృత్యంబులు నిర్వర్తించి కురుకానగరంబునకువచ్చెనంత.

సీ. కురుకేశకృతభాష్య మరసి వేదాంతదేశికుఁ డెల్లెడల వృద్ధిఁ బొందఁ జేయు
బాత్మజుఁడగు వరదార్యున కుభయవేదాంతము లుపదేశమాచరించి
యస్తవపతితమహాయనములు దగిము క్తి కేగిన పుణ్యమూర్తి వరదుఁ
డుభయవేదాంతము లున్నతి వాడిభీకర ముఖ్యశిష్యుల కరసి చెప్పి
మాటయుఁ బనివిమేళ్ళు సంతుష్టినుండి | పరమపదమున కేగి పాదిభీక
రాదు లవియెల్ల కడల మతాంతరి జయ | పూర్వముగ వెలయించిరి ముఖ్యులగుచు.

వ. మఱియుఁ బాండ్యదేశంబునం దనరు కుంతీనగరంబున గోమఠాన్వయుండును లో
కాచార్యశిష్యుండును శ్రీప్రతయానాఖ్యుండును నగు నొక్క వైష్ణవుకు మున్న కేశ
వాచార్యునకు యతీంద్రుండునుం బోలె శేషాంశంబువలన తులాసంక్రమణమాలా
నక్షత్రంబున యతీంద్రప్రవణుండును రమ్యజామాతృయోగీంద్రుండును కాంతోపయం
తృగురువర్యుఁ వరవరముని, వరయోగి, రామానుజ పొన్నడి, అళగియమణవాళ
జియ్యరు నను సంస్కృతనామంబులఁ బ్రసిద్ధుండగు మణవాళమహామునియుదయించి.

క. అభిరామవరుం డనియెడి । యభిధానము నొప్పె నేకమంగయుతముగా
ఉభయమతిఁ జదివి నిరంతర । శుభవమున గృహస్థుఁ డగుచు వెలసెనతఁడేలన్.

గీ. అంత నభిరామవరుఁడు ప్రియంబు నిగుడ । వేగఁ గురుకాపురంబున కేగి యచటఁ
గ్రాలుశఠకోపార్య శిష్యు శ్రీశైలనాథు । సన్నిధి సహస్రగీతిభాష్యంబు జదివి.

వ. ఇట్లు కృష్ణపాదకృతం బగుసహస్రగీతి వ్యాఖ్యానంబును ద్రావిడవేదంబును సకలరహస్యంబులు సఫలీకరించిన వైష్ణవదర్శన నిర్వాహకత్వంబున కయ్యతీంద్రప్రవణుం బ్రతిష్ఠాపించి తిరువాయిమొళిపిళ్ళె యనుద్రవిడనామంబున నగు శ్రీశైలేశుండు పరమపదంబునకుం జనియె నంత

క. అభిరామవరుఁడు కీర్తిసు । రభికృత దిగంతరుఁడయి రహి వైష్ణవు లె
ల్లభవ భవ యనవిద్యా । విభవంబున మాఱులేక వెలసె ధరిత్రిన్.

గీ. ఇట్లు వెలయుచు గణనకు నెక్కుడయిన । శిష్యసంఘము గొలువ వెంచేసె రంగ
పురికి సవిధ వీక్షించి పురమువార । లబ్బురం బొంది పొగడ నత్యాదరమున.

చ. యతిపతి బోలె శిష్యవిభవాతిశయంబున వచ్చి రంగ భూ
పతికడ కేగి తత్కృపను బాత్రత గాంచుమ వా నశిష్యులం
గతిచిడవాఁబు లచ్చట సుఖంబున నుండి యతీంద్రుసేవకై
యనుదినము మెచ్చ భూతపురి కయ్యభిరామవరుండు బోవుచున్.

మ. యతిచంద్రుం గని మత్కృతం బయిన భాష్యంబుం గటాక్షింపు మం
చతి సౌహార్దముచే నతండనెడి వాక్యం బర్థి నంగీకరిం
చి తదాజ్ఞం గొని హస్తిశైల శిఖర శ్రీభూషణుం రత్నభూ
షితు నాద్యుం వరదేశుఁ జూడఁ జనుదెంచెం గంచికిం బ్రీతుఁడై.

వ. ఇట్లు వచ్చి మున్నుయతీంద్రుడు మహానసికుండను ఘటాంబుకుల జుండను నాత్రేయ సగోత్రుండును నగు ప్రణతార్తిహరాచార్య వంశంబున దక్కాలరుండన విలసిల్లు కృష్ణాచార్యవలన శారీరక భాష్యంబు గ్రహించి యుభయవేదాంతంబులయం దసాధారణ ప్రభావంబున భాసిల్లుచు యాదవాచల నివాసుండగు దేవరాజ గురుసన్నిధిని వరాచార్య వ్యాపయుం దెలిగి వెంకటయు శ్రీరంగనగరంబు ప్రవేశించి.

గీ. యతివరుండు బోలె నయ్యతీంద్ర ప్రవ । ణుండు ధాత్రిసజ్జనులు పొగడఁగఁ
బ్రీతి వెలయఁ దాతురీయాశ్రమస్థుఁడై । పూర్ణచంద్రుని బోలి గ్రాలె.

క. రామానుజ సిద్ధాంతము । భూమండలిఁ జాల వృద్ధిఁ బొందింపుచు లో
కామృత కరుఁడగు సుందర । జామాతృమునీంద్రుఁ డింపెసఁగ విలసిల్లెన్.

గీ. మహిఁ దనర్చెడి వైష్ణవమాత్రులెల్ల । నాశ్రయించిరి యరసి యయ్యనఘమూర్తి

నఖిలజన ద్రవ్యవిద్యా మదాదులెల్లఁ । దొలఁగి యత్యంత శుద్ధులై యెలమిమీఱుగుల.

వ. అందు వాధూలస గోత్రుండగు వరదనారాయణాచార్యుండును (కోయిల్ కందాడై అణ్ణన్) వానమాచల యోగీంద్రుండును (వానమామల జీయ్యరు) భట్టనాథ మునీంద్రుండును (పరవస్తు పట్టర్ బిరార్) శ్రీనివాస యతీంద్రుండును (తిరువేంగడ జీయ్యరు) దేవరాజ గురుండును (ఎఱుమ్బియప్పా) ఇతండు వరవర మునిచరితమ్, పూర్వదిన చరిత్ర ఉత్తరదిన చర్య రచియించెను. వేదాంత దేశికునకుఁ బుత్రుండైన వరదాచార్యునకు శిష్యుండగు ప్రతివాది భయంకరుండును ఘటాంబుమంశజులగు రామానుజార్యుండును నుతౌప్యాయ్యుండు ననియెడి యష్టదిగ్గజంబులు యతీంద్రప్రణవ సన్నిధిం బ్రధానశిష్యులై శిష్య ప్రశిష్య ముఖంబున వైష్ణవ దర్శనం బవ్యాహతంబుగా వృద్ధిం బొందింపుచుండుటయు.

సీ. కృష్ణపాదాచార్య కృత మగు వ్యాఖ్యాన మఖిల శిష్యులకు సత్యాదరమున
విమలవాక్యార్థ పూర్వముగ నెమ్మన నుపదేశం బొనర్చుచు దేశికేంద్రుఁ
డయి వైష్ణవమత మవ్యాహతంబుగ జేసి జగము పాలించు శ్రీశైలనాథ
శిష్యుని లోకనాథు శ్రీరంగపతిఁజూచి దివ్యసహస్ర గీతికి నిజమగు
నర్థ మెఱింగింపు మనుచు నెయ్యమున వేడ । మంచిపని యనిసౌమ్యజామాతృయోగి
తగు విధంబునఁ దర్శన్నిధానమువ న । మస వైష్ణవు లీక్షింపమహితవృత్తి.

వ. శ్రీరంగ రాజదేవునకు సహస్రగీతి వ్యాఖ్యానం బత్యంతభక్తిపూర్వకంబుగా విజ్ఞాపనంబు సేసి యద్దేవువలనఁ బెరియ జీయ్యరను ద్రవిడ నామంబునం దగు మహాయత్యార్హ్యాయుంబు గైకొని సంతుష్టుండును సకలలోక సన్నుతుండును నై యఖిలలోక రక్షణార్థంబుగా ననేక గ్రంథవిశేషంబులు రచియించి ద్రావిడగ్రంథ సంప్రదాయార్థ విశేషంబుల నశేష శిష్యుల కుపదేశింపుచు సుఖంబుండెనంత.

గీ. సౌమ్యజామాతృయోగి యాజ్ఞను వధూల । వరద నారాయణాచార్యాదిగురువరేణ్యు
లఖిలధరణీ తలంబు భ్రిమియుంబు నిగుడ । వైష్ణవ మతంబు సేసి రవ్యాహతముగ.

ఉ. స్వప్రియ మొప్ప నిర్మలయశస్సర ధిక్కృతలోకుఁ డయ్యతీం
ద్ర ప్రవణుండు వైష్ణవ నిరంతర సేవిత పాదపద్ముఁడై
భూప్రజలెల్ల వేడుక నమోయని మ్రొక్కుచుఁ దద్గుణ ప్రభా
వ ప్రణుతుల్ గరం బొనరుపన్ విలసిల్లె జగద్ధిత స్థితిన్.

గీ. అయ్యతీంద్ర ప్రవణముని కగ్రశిష్యుఁ । డష్టదిగ్గజములలోన నగ్రగణ్యుఁ
డును వధూలస గోత్రుఁడు ఘనయశుండు । వరద నారాయణాఖ్యుఁడు గరిమ ప్రబలె.

ఉ. అమ్మహనీయ మూర్తి గుణశాలి [illegible] శిష్యులో

కమ్మ ప్రమోదమొందెద ధరఁ గల్గిన బ్రాహ్మణముఖ్య మర్త్యజా
లమ్ములు తత్పదాంబుజములం శరణంబుగ నెంచి నిత్యసౌ
ఖ్యమ్ము భజించె నార్యులు జగద్గురుఁ డంచు నుతించి రఘువర్.

గీ. దేవరాజ నామధేయ గురూత్తము | నందనుండు సద్గుణ ప్రముదిత
వైష్ణవుండు శ్రీనివాసార్యుఁ డొప్పె న | త్యంత శిష్యయుక్తిఁ దాయ యగుచు.

క. శ్రీనివాసార్యపుత్త్రుం | డైనాఁడి వనూలవేల సుధాంబుధి శశివి
ద్యావిరతిశయుఁడు శిష్యా | ధీనుఁడు ప్రణతార్తి హరుఁడు దీపించె ధరన్.

క. ఘనుఁ డగు ప్రణతార్తి హరా | ఖ్యుని తనయుం డఖిలవిద్యా కుశలవిభవాం
బునిధి వరదార్యుఁ డొప్పెను | జనతావనుఁ డనఁగ శిష్యసంఘము గొలువన్.

మ. వరదాచార్యగురూత్తమాత్మజుఁడు శ్రీవానూల గోత్రోదయా
కరపూర్ణేందుఁ డధికవిద్యుఁడు జగన్మాన్యుండు విద్యాకళా
పరిభూతాఖిల దుర్మతాంతరుఁడు సంపన్నద్ధిలేంద్రుండు స
ద్గురుఁడై యొప్పెను నతార్తి హరుఁ డిష్టోర్థ్య ప్రభావంబునన్.

క. ప్రణతార్తి హరాచార్యుని | తనయుఁడు వేంకటార్యుఁ డనుపమవిద్యా
జనితయశోనిధి జనియిం | చెను శిష్యులు సకలదిశల చెలఁగి నుతింపన్.

శా. ఆచార్యుండు విశేషవేది యతఁడే యంచుం బుధుల్ సన్మన
ప్రామాణ్యంబున నెంచుచుం నిజపదాబ్జద్వంద్వము వ్యాహతా
ర్యాచారంబున నాశ్రయించ ననుదారుం జేయుచుం శిష్యసా
జ్యావేద్ మామక భాగ్య మెన్న దరమే సుజ్ఞాన తానానకన్.

క. ఆ వేంకటార్య పుత్త్రకు | లై వరదార్యుండు వేంకటార్యుండు వరుసన్
శ్రీ వెలసిరి వారలలో | శ్రీవరదార్యుఁడు కృపావిశేషము పేర్మిన్.

వ. చతుఃషంచపురుషాంతరంబులనుండి మదీయవంశీయులకు నివాసస్థలంబును గోదావరీ క్రోశమాత్రస్థితంబు నగు కేశవపురంబు మున్న దివ్యదేశంబయ్యెంచి యిందుః కాలంబునుండి యొక్కన్నం బగుటఁ గటాక్షించి నా చేత సంప్రదాయ చిత్తుండై నిరతిశకృపాతిశయంబున నప్పురంబున నగు కేశవదేవు విశేష వైష్ణవ సంఘంబులతోఁ బ్రపన్నజనసేవనార్హుం గావించె నది మొదలుగా నిండియు నద్దివ్యదేశం బవ్యాహత వైభవంబున విలసిల్లుచుండు మఱియును.

సీ. శ్రీపుండరీకాక్షశిష్యుఁ డౌ రామమిశ్రుని పదాబ్జాశ్రయమున దనరిన
యాత్రేయగోత్రుఁ డాత్మాన్వయకూటస్థుఁ డగు లక్ష్మణార్యుని యన్వయమున
దగ జనియించి సీతారాముఁ డనుపేర దగు నేను కులగురు వగు వనూల

గోత్రవరేణ్యు సద్గురు దయానిధి వేంకటార్యపాదద్వయ మాశ్రయించి
దేశికాత్మజాజ్ఞ దీనిరచించితి । శ్రీవధూల కులవరిష్ఠుఁడాప్త
వివిధవిద్యుఁడైన వేంకటకృష్ణాఖ్యుఁ । డిది పరిష్కరించె నిద్ధకరుణ.

వ. శ్రీమన్నారాయణుండు మొదలుగొని వకుళభూషణ యతీంద్ర వరవరమునీంద్రాది సమంచితమధ్యమంబై స్వాచార్యపర్యంతంబు సద్గురురత్నంబుల వృత్తాంతంబులు ప్రస్ఫుటంబుగా నిందు విలసిల్లు.

గీ. ప్రబలు గురుపరంపరా ప్రభావ ప్రప । న్నామృతములనూత్న లరసి సంగ్ర
హించి యిట్టు లిపిరచించుట దీని నా । చార్యరత్నహార సంజ్ఞదనరె.

గీ. పంచమోపాయ మాచార్యభక్తి గాన । లంచ బడిగాన నాయకరత్నమయిన
యతివరేణ్యుని పరమయి యమరు శ్రీప్ర । పన్నగాయత్రిముఖ్యము వైష్ణవునకు.

క. అనుదిన మొకొ్క్క పాశుర । మునైన నియతుడయి సార్థముగ జదువదగుం
గన నటు దొరకొన కున్నను । జనులాయక్కైన దానిఁ జదువగవలయున్.

గీ. వైష్ణవుండు తెలియవలసిన నెఱిఁగింతు । నరసి పూర్వగురువు లానతిచ్చు
క్రమము శ్రీప్రపన గాయత్రియం దొక । గాథయైన జదువగా వలయును.

సీ. వైష్ణవోత్తముల కవశ్యకృత్యమయి యొప్పదు పంచమోపాయ పరమధర్మ
సముపపాదకమయి యమరుచి యీయాచార్యరత్నహారము నిర్భరత్వపరుల
సకలరహస్యార్థ సంప్రదాయజ్ఞానమునకు గాలక్షేప మనుదినంబు
నొనరింపవలయు నట్లొనరింప ధనకులవిద్యాది మదములు విడిచి వైష్ణ
వుండు లోకాధికప్రభావుండగుచును । సులభముగ ముక్తిఁ బ్రాపించు నలఘుమతులు
దీని శ్లోకపద్యమైన నర్థించి చదువ । వ్రాయ వినగురుభక్తి స్థిరత్వమొందు.

క. శ్రీవకుళాభరణోక్త న । చోవిమల సహస్రగీతి సూక్తి స్ఫుటదే
వా విదిత పరమతత్త్వ మ । హావైభవ వైష్ణవార్చి తాంఘ్రిజలరుహా.

ఉపేంద్రవజ్రము. చరాచరాంచ జ్జలజాత జాండో
త్కరోద్భ వాంతాది కరాకర స్థా
స్ఫురన్మహా చక్రవిశుద్ధ సత్త్వా
కరానిశ ధ్యేయ జగన్నివాసా. ... ...

గద్య. ఇది శ్రీ మద్వధూలసగోత్ర వేంకటాచార్య సదాచార్య కృపా
పాత్రాత్రేయసగోత్రి వంగిపురి సీతారామ విరచితంబైన
యాచార్య రత్నహారంబున పూర్వాచార్యప్రభ
యందు సర్వంబును ద్వితీయ తరంగము
సంపూర్ణము.